నేతన్నల పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది

నవతెలంగాణ -చండూరు

నేతన్నలపట్ల కాంగ్రెస్ ప్రభుత్వం చాలా చిత్తశుద్ధితో ఉందని కాంగ్రెస్ జిల్లా నాయకుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు, చండూరు మాజీ సర్పంచి కోడి గిరి బాబు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నేతన్నకు చేయూత కింద రూ.90 కోట్ల నిధులు విడుదల చేసిన సందర్భంగా సోమవారం స్థానిక చౌరస్తాలో ఏర్పాటుచేసిన కృతజ్ఞత కార్యక్రమంలో వారు మాట్లాడారు. చేనేతల సమస్యల పరిష్కారానికి స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో చేనేత పరిరక్షణ సేవా సమితి అధ్యక్షుడు చెరుపల్లి కృష్ణ, సిపిఎస్ గౌరవ అధ్యక్షులు రాపోలు ప్రభాకర్, కార్మిక సంఘం అధ్యక్షులు తిరందాసు శ్రీను, మార్కండేయ యువజన సంఘం అధ్యక్షుడు గంజి గంగాధర్, ఏలె చంద్రశేఖర్, సంగెపు శ్రీను, పున్న బిక్షమయ్య, రాపోలు వెంకటేశం, జూలూరు వెంకటేశం, పులిపాటి గోపయ్య, ఏలె సుధాకర్, కర్నాటి సద్గురు, తదితరులు పాల్గొన్నారు.

నాగార్జునసాగర్ డ్యామ్ ఎస్ఈ గా శ్రీధర్ రావు బాధ్యతలు స్వీకరణ

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నాగార్జునసాగర్ డ్యాం ఎస్.ఈ గా కె.శ్రీధర్ రావు ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో డ్యామ్ ఎస్.ఈ గా పనిచేసిన నాగేశ్వరరావు పదవి విరమణ చేయడంతో దిండి ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా శ్రీధర్ రావు పనిచేస్తూ పదోన్నతి పై ఎస్.ఈ గా నాగార్జునసాగర్ కు వచ్చారు. బాధ్యతలు స్వీకరించిన ఆయనకు డ్యాం అధికారులు, సిబ్బంది ఘనస్వాగతం పలికారు.అనంతరం శుభాకాంక్షలు తెలిపారు.



26 గేట్ల ద్వారా కొనసాగుతున్న నీటి విడుదల

- సాగర్ జలాశయానికి భారీగా ఇన్ ఫ్లో
- మూసీకి భారీగా వరదనీరు, 7గేట్లు ఎత్తి కిందికి నీటి విడుదల
- పొంగిప్రవహిస్తున్న డిండి ప్రాజెక్టు

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నాగార్జునసాగర్ రిజర్వాయర్‌కు సోమవారం 5లక్షల క్యూసెక్కుల భారీ వరద ఉధృతి కొనసాగుతుంది. ఎగువ కృష్ణానది పరివాహక ప్రాంతాల నుండి శ్రీశైలం జలాశయంకు భారీ వరద కొనసాగుతుండటంతో 10 గేట్లను ఎత్తి మరియ జలవిద్యుత్ కేంద్రం ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేపడుతూ 5,40,503 క్యూసెక్కుల వరద నీటిని దిగువనున్న నాగార్జునసాగర్ రిజర్వాయర్ కు విడుదల చేస్తున్నారు.దీనితో నాగార్జునసాగర్ డ్యామ్ 26క్రస్ట్ గేట్లను ఎత్తి వరద నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.20 గేట్లను 15 అడుగులు,6 గేట్లను 10 అడుగుల మేర ఎత్తి 5,03,268 క్యూసెక్కుల వరద నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

నాగార్జునసాగర్ డ్యామ్ సమాచారం

నాగార్జునసాగర్ డ్యామ్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులకు కాగా ప్రస్తుతం 586.80 అడుగులవద్ద నీరు నిల్వవుంది.డ్యామ్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312 టీఎంసీలు కాగా ప్రస్తుతానికి 304.4680 టీఎంసీల నీరు నిల్వ ఉంది.జలవిద్యుత్ కేంద్రం ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేపడుతూ 28,582 క్యూసెక్కుల నీటిని,కుడి కాలువ ద్వారా 6253 క్యూసెక్కుల నీటిని,ఎడమ కాల్వద్వారా నీటి విడుదల లేదు,ఎస్.ఎల్.బి.సి ద్వారా 1800 క్యూసెక్కుల నీటిని,లోలెవల్ కెనాల్ ద్వారా 600క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. రిజర్వాయర్ నుండి వచ్చిన నీటిని వచ్చినట్లు మొత్తం 5,40,503 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

తగ్గని పర్యాటకుల రద్దీ

నాగార్జునసాగర్ డ్యామ్ అందాలను ప్రత్యక్షంగా చూసేందుకు పర్యాటకులు సోమవారం భారీ సంఖ్యలో హాజరయ్యారు.పోలీసులు ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా వచ్చిన వాహనాలను ఖాళీ ప్రదేశంలో పార్కింగ్ చెపియడంతో పర్యాటకులు కాలినడకన జలవిద్యుత్ కేంద్రం వద్దకు వెళ్లి డ్యామ్ అందాలను తిలకిస్తున్నారు.అదేవిధంగా లాంచీ స్టేషన్ వద్ద,కొత్త బ్రిడ్జి,పాత వంతెన,డ్యామ్ ఎంట్రన్స్ భాగంలో పర్యాటకుల



సందడి వాతావరణం నెలకొంది.సాగర్ అందాలను తనివితీరా చూస్తూ తమ ఆనందాన్ని తోటి వారితో పంచుకుంటున్నారు.డ్యామ్ దిగువ భాగాన పర్యాటకులు సెల్ఫీలు దిగుతూ ఎంజాయ్ చేస్తున్నారు.

మూసీకి భారీగా వరద

ఏడు గేట్ల ద్వారా దిగువకు నీటి విడుదల

కేతపల్లి : గత మూడు రోజులు కుర్నున్న భారీ వర్షాలకు మూసి ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు వచ్చి చేరుతుంది. సోమవారం అధికారులు అధికారులు 2, 3,4,5,6,7,8 క్రస్ట్ గేట్లు ను 4 నాలుగు అడుగుల ఎత్తు మేర ఎత్తి దిగువ మూసిలోకి 12410 క్యూసెక్కుల వరద నీటిని విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టులో కి ఎగువ ప్రాంతాల నుంచి 12,262 క్యూసెక్కుల వరదనీరు వచ్చి చేరుతుందని నేటిపారుదల శాఖ అధికారులు తెలిపారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 645 అడుగులు కాగా ప్రస్తుత నీటిమట్టం 641.90 అడుగుల వద్ద స్థిరంగా ఉంది.



ప్రాజెక్టులు సామర్థ్యం 4.46 టీఎంసీలుగా ప్రస్తుతం 3.67 టీఎంసీల నీరు వచ్చి చేరింది. పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని డి ఈ చంద్రశేఖర్ ఏ ఈలు ఉదయ్ కుమార్



మమతలు చెప్పారు. దిగువ మూసీ నది ఉధృతంగా ప్రవహిస్తుండడంతో పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు చెప్పారు.

ఉధృతంగా పొంగిపొర్లుతున్న డిండి ప్రాజెక్ట్

డిండి : రెండు రోజులుగా రాష్ట్రంలో కురిసిన వర్షాల వల్ల దుందుభి నది లో నీరు ఉధృతంగా ప్రవహించడంతో డిండి ప్రాజెక్ట్ ఆదివారం రాత్రి నుండి పొంగిపొర్లుతోంది.. ఈ ప్రాజెక్టు హైదరాబాద్ శ్రీశైలం హైవేపై ఉండడం వల్ల పర్యాటకుల సందడి పెరిగింది. నల్లగొండ, నాగర్ కర్నూలు జిల్లాలకు సరిహద్దుగా డిండి ప్రాజెక్టు ఉన్నందున అటు నాగర్ కర్నూలు జిల్లా ప్రజలు ఇటు నల్లగొండ జిల్లా ప్రజలు ప్రాజెక్టు సందర్శిస్తున్నారు. రంగారెడ్డి, మహబూబ్ నగర్, హైదరాబాద్ జిల్లా నుండి కూడా ప్రజలు అధిక సంఖ్యలో వచ్చి డిండి ప్రాజెక్టు ఓవర్ ఫ్లో అవుతున దృశ్యాన్ని చూసి పరవశించిపోతున్నారు. ప్రాజెక్టులో నీటి ఉధృతి ఎక్కువగా ఉన్నందున నీటిపారుల శాఖ అధికారులు, పోలీస్ శాఖ అధికారులు అప్రమత్తమై తగు ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నారు. ప్రజలు ఎవరు నీటి వద్దకు వెళ్లొద్దని, సెల్ఫీలు, ఫొటోలు నీటికి చాలా దూరం నుండి తీసుకోవాలని సూచించారు. డిండి ప్రాజెక్టు పై ఆధారపడి ఈ సీజన్ వరినాట్లు వేసుకొని గత వారం వరకు డిండి ప్రాజెక్టులో నీరు రోజురోజుకు తగ్గి డెడ్ స్టోరేజ్ కి చేరుకోగా పంటలు పండుతాయో లేదోనని ఆందోళన చెందారు. గత రెండు రోజులలో కురిసిన వర్షాల వల్ల ప్రాజెక్టు పూర్తి స్థాయిలో నిండి పొంగిపొర్లుతుండడంతో తమ పంటలకు ఎలాంటి డోకా లేదని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల రాష్ట్రంలో ఉధృతంగా వర్షాలు కురవడంతో సోమవారం రాష్ట్ర ప్రభుత్వ విద్యాసంస్థలకు సెలవు ప్రకటించడంతో విద్యార్థులు అధిక సంఖ్యలో ప్రాజెక్టును సందర్శించారు. .

సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు .. మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలి

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల నాగరాజు

నవతెలంగాణ-చండూరు

పెరుగుతున్న ధరలకనుగుణంగా హాస్టల్ విద్యార్థులకు మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల నాగరాజు డిమాండ్ చేశారు. ఆ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తలపెట్టిన ఎస్ఎఫ్ఐ మోటార్ సైకిల్ పోరు యాత్రను సోమవారం స్థానిక చౌరస్తాలో ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ బీసీ ,సంక్షేమ హాస్టల్లో విద్యార్థుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. జైల్లో ఉన్న ఖైదీకి 60 రూపాయలతో భోజనం పెడుతుంది రాష్ట్ర ప్రభుత్వం ఈ దేశానికి కాబోయే భావి భారత పౌరులు దేశ భవిష్యత్తు తరగతి గదిలో రూపుదిద్దుకుంటుందని ఉపన్యాసాలలో మాట్లాడుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నాయకులకు సంక్షేమ హాస్టల్లో ఉండే విద్యార్థుల బాధలు ఏమాత్రం తెలియడం లేదా అని ప్రశ్నించారు. హాస్టళ్లకు రావలసింది జిల్లా కలెక్టర్ కాదు స్థానిక ప్రజాప్రతినిధులు వచ్చి హాస్టల్లో విద్యార్థులతో పడుకొని వారు తినే భోజనం చేస్తే పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థమవుతుందన్నారు. గురుకుల పాఠశాలలు, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలా విద్యార్థుల రోడ్డు మీదకు వచ్చి ఆందోళన చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం నిద్రపోతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా తమ సంఘం ఆధ్వర్యంలో జీపు జాతాలు, సైకిల్ యాత్రలు, మోటార్ సైకిల్ యాత్రలు ప్రారంభించి విద్యార్థులు పడుతున్న సమస్యలను తెలుసుకొని పాలక ప్రభుత్వాలకు కనువిప్పు కలిగేందుకు ఈ నెల 10న చలో హైదరాబాద్ ఇందిరాపార్క్ లో వేలాదిమంది విద్యార్థులతో ఆందోళన చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, ఆకారపు నరేష్ ఖమ్మంపాటి శంకర్ , రాష్ట్ర కలుసుకో కన్వీనర్ కుంచం కావ్య ,జిల్లా ఉపాధ్యక్షులు రమావత్ లక్ష్మణ్ నాయక్, కుర్ర సైదా,



బుడిగవెంకటేష్, కోరే రమేష్, ముస్కు రవీందర్, జగన్ ,వీరన్న ,సాయి, పావని, మౌనిక, స్పందన, రవి, కిరణ్ , సంపత్ నవదీప్, ప్రవీణ్, న్యూమాన్, ఇద్దిరాములు పాల్గొన్నారు.

నాంపల్లి: పెరుగుతున్నధరలకనుగుణంగా సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు మెస్ కాస్మెటిక్ చార్జీలు పెంచాలని, పెండింగ్లో ఉన్న స్కాలర్ షిప్ ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే మోటార్ సైకిల్ పోరు యాత్ర సోమవారం చండూరులో ప్రారంభమై నాంపల్లి మండల కేంద్రముకుచేరుకుంది. ఈ సందర్భంగా యాత్రను ఉద్దేశించి ఆ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెస్ కాస్మెటిక్ చార్జీలు పెంచాలని అన్నారు. విద్యార్థులు పడుతున్న సమస్యలను పరిష్కారం చేసేంతవరకు ఉద్యమిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర బాలికల కో కన్వీనర్ కుంచం కావ్య, జిల్లా ఉపాధ్యక్షులు రమావత్ లక్ష్మణ్ నాయక్, కుర్ర సైదా, బుడిగవెంకటేష్, కోరే రమేష్, ముస్కు రవీందర్, జగన్ ,వీరన్న ,సాయి, పావని, మౌనిక, స్పందన, రవి, కిరణ్ , సంపత్, నవదీప్, ప్రవీణ్, న్యూమాన్, ఇద్దిరాములు, తదితరులు పాల్గొన్నారు.

నూతన వంతెన మీద గుంతలు పూడ్చివేత

- నవతెలంగాణ ఎఫెక్ట్..
- రెండు రోజుల్లో హెచ్చరిక బోర్డు కూడాపర్పాటు

నవతెలంగాణ-పెద్దవూర

ఈ నెల 1 తారీకు ఆదివారం నవతెలంగాణలో వచ్చిన, ఎన్నాళ్ళు ...ఇబ్బందులు,బ్రిడ్జినిర్మాణ పనులు నత్త నడక,రెండేళ్ల దాటినా పూర్తికాని పనులు,గుంతలమయంగా ప్రదాన రహదారి వర్షం నీటితో ఇబ్బందిపడుతున్న ప్రయాణికులు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయని కాంట్రాక్టర్ తరచూ జరుగున్న ప్రమాదాలు అనే కథనానికి సంబదిత అధికారులు పంచాయతీ రాజ్ ఏఈ రామకృష్ణ, కాంట్రాక్టర్ స్పందించారు. సోమవారం నల్లగొండ జిల్లా పెద్దవూర మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న కోదాడ జెడ్చెర్ల జాతీయ రహదారుపై బ్రిడ్జి రెండేళ్లైనా ఇంకా పూర్తి కాకపనులు నత్తకే నడకలు నేర్పుతున్న ఛందంలా నడుస్తున్నాయని వచ్చిన వార్తకు స్పందించామని ఫోన్



ద్వారా అక్కడి రిపోర్టర్‌కు మట్టి పోసి గుంతలు పుడుచుతున్నామని వచ్చి ఫొటో తీసుకొని మళ్ళీ వార్త రూపంలో రాయాలని సమాచారం ఇచ్చారు. వెంటనే అక్కడికి వెళ్లి చూడగా గుంతలు పూడ్చు తున్నారు. హెచ్చరిక బోర్డుకూడా రెండు మూడు రోజుల్లో ఏర్పాటు చేస్తామని సంభందిత అధికారులు, కాంట్రాక్టర్‌లు చెప్పారు. బ్రిడ్జి నిర్మాణ పనులు కూడా వర్షం వల్ల వాగులో నీళ్ల తగ్గుతున్నాయని నిర్మాణ పనులు వేగవంతం చేస్తామని తెలిపారు.



ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

- జెడ్పీ సీఈవో శుమ్‌కరణ్‌రెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని జడ్పీ సీఈవో శ్రుమ్‌కరణ్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురవడంతో దెబ్బతిన్న రోడ్లు, కూలిన ఇండ్లు, భవనాలను వెంటనే గుర్తించాలని, గ్రామాల్లో శానిటేషన్ పనులు వేగవంతం చేయాలన్నారు. అదేవిధంగా కూలిన విద్యుత్ స్తంబాలను, వైర్లను పునరుద్ధరించాలన్నారు. కలుషిత నీరు లేకుండా తాగునీటిని అందించి సీజనల్ వ్యాదులు ప్రబలకుండా శానిటేషన్‌చర్యలతో పాటు దోమల నివారణకు ఫాగింగ్ చేయాలన్నారు. వ్యవసాయ పంటలు, పండ్ల తోటల నష్టాలను అంచనా వేసి నివేదిక అందించాలన్నారు. అదికారులందరు అప్రమత్తంగా ఉండి పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. ఎల్ఆర్ఎస్ కోసం వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేసి గ్రామపంచాయతీ ఓటరు జాబితాను త్వరగా సమర్పించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో శేషగిరిశర్మ, మండల పంచాయతీ అధికారి రమేష్, వివిద గ్రామాల కార్యదర్శులు పాల్గొన్నారు.

తండు కృష్ణయ్య గౌడ్ మృతి బాధాకరం

- మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్

నవతెలంగాణ-డిండి

మండలంలోని బొగ్గులదోన గ్రామానికి చెందిన తండు కృష్ణయ్య గౌడ్ మృతి బాధాకరం అని దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. సోమవారం మండలం బొగ్గులదోన గ్రామంలో కృష్ణయ్య మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణయ్య కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అయన వెంట రాజినేని వెంకటేశ్వరరావు, గిరమోని శ్రీనివాస్, గొడుగు వెంకటయ్య, బొడ్డుపల్లి జయంత్, గుర్రం సురేష్, ఎం డి రషీద్, వెంకటేష్, ఎం డి బాసీత్, షేక్ అన్వర్ తదితరులు ఉన్నారు.

వాహనాల దారి మళ్లింపుతో ట్రాఫిక్ జామ్



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

అతి భారీ వర్షాలు కురవడంతో హైదరాబాద్ విజయవాడ రహదారి పూర్తిస్థాయిలో ధ్వంసం కావడంతో సోమవారం పోలీసులు జాతీయ రహదారి 65 పై హైదరాబాద్ నుండి విజయవాడ వెళ్లే వాహనాల ను నార్కట్ పల్లి అద్దంకి రహదారి వైపు ట్రాఫిక్ మళ్లించడంతో పట్టణ శివారులో ఉన్న ఫ్లైఓవర్ బ్రిడ్జి పై కిలోమీటర్ల మేరకు వాహనాలు నిలిచిపోతున్నాయి. భారీ నుంచి అతి భారీ వాహనాలు వస్తుండడంతో ఫ్లవర్ బ్రిడ్జి నుంచి అద్దంకి రహదారి వైపు మళ్లే వాహనాలు మూల మలుపు వద్ద మళ్లడానికి సమయం పడుతుండడంతో ఫ్లవర్ బ్రిడ్జిపై వాహనాలు భారీగా నిలిచిపోతున్నాయి. నెమ్మది నెమ్మదిగా ముందుకు కదలాల్సిన పరిస్థితుల్లో వాహనాలు అక్కడ ఉన్న పోలీసులకు సమాచారం ఇస్తూ వాహనాలు ముందుకు తీసుకుపోవడంతో భారీగా సమయం పడుతుంది. దీంతో నార్కట్ పల్లి అద్దంకి రహదారి వాహనాలతో నిండిపోయింది. సోమవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ఇదే పరిస్థితి కొనసాగింది. పోలీసులు ఎలాంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా వాహనదారులకు అప్రమత్తం చేస్తూ తగు చర్యలు చేపడుతున్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- అడిషనల్ కలెక్టర్ వి.పూర్ణచందర్

నవతెలంగాణ-చండూరు

భారీ వర్షాల కారణంగా, సీజనల్ వ్యాధుల పట్ల మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నల్గొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ వి.పూర్ణచందర్ తెలిపారు. ఆదివారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మండలంలో భారీ వర్షాల కారణంగా నమోదవుతున్నటువంటి జ్వరాలు, ఇతర సీజనల్ వ్యాధుల గురించి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మాస రాజు, డాక్టర్ సంధ్య బ్లేస్సి లను కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సీజనల్ వ్యాధులపై వైద్య సిబ్బందికి పలు సూచనలు సలహాలు చేశారు.గ్రామాల్లో పారిశుధ్య సమస్యలు లేకుండా చూడాలన్నారు. ఆశాలు, ఎన్ఎం లు,ఎమ్మెల్ హెచ్పిఎస్ గ్రామాల్లో అందుబాటులో ఉండాలని సూచించారు.గర్భిణీ స్త్రీలకు మెరుగైన వైద్యం అందించాలని, ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీలు పెంచాలని సూచించారు. వైద్య సిబ్బంది సమయపాలన



పాటించి, రోగులకు అందుబాటులో ఉండాలన్నారు. స్థానిక మున్సిపాలిటీని ఆయన తనిఖీ చేశారు. హాజరు పట్టికను, రికార్డులు ఆయన పరిశీలించారు. పారిశుధ్య కార్మికులు ఐదు గురు గైర్హాజరు అయినందున వారిని తొలగించినట్లు ఆదేశాలు జారీ చేశారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ మున్వర్ ఆలీ , కాంగ్రెస్ నాయకులు కోడి శ్రీనివాసులు, ఆనంత చంద్రశేఖర్ గౌడ్, నల్లగంటి మల్లేష్, గండూరి జనార్ధన్, కారింగు రామ్మూర్తి తదితరులు ఉన్నారు.

ఎంఈఓ, డిప్యూటీ డీఈవో, డైట్ లెక్చరర్ పోస్టులను భర్తీ చేయాలి

- ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్

ఖాళీగా ఉన్న ఎంఈఓ , డిప్యూటీ డిఈవో, డైట్ లెక్చరర్ పోస్టులను తక్షణమే భర్తీ చేసి, విద్యారంగా పరిరక్షణకు చొరవ చూపాలని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రాజవరం జెడ్పీహెచ్ఎస్ వ్యాయామ ఉపాధ్యాయులు పసుపులేటి జ్వాలా నరసింహారావు ఉద్యోగ విరమణ అభినందన సభలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలు బాగుపడాలన్న , చదువులో అంతరాలు తగ్గాలన్నా విద్యారంగం పూర్తిగా ప్రభుత్వ రంగంలోనే ఉండాలన్నారు. అదేవిధంగా పెండింగ్‌లో ఉన్న డీఏలను తక్షణమే ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. పాఠశాలల్లో పీఈటి ఉపాధ్యాయుల పాత్ర విభిన్నమైనదని, ప్రధానోపాధ్యాయుని తర్వాత పాఠశాల భారం , బాధ్యత మొత్తం కూడా పీఈటీలు చూసుకోవాల్సి ఉంటుందని,



విద్యార్థుల క్రమశిక్షణకు, పాఠశాల సక్రమ నిర్వహణలో పిఈటీల పాత్ర విశిష్టమైనదితెలిపారు..టీఎస్ యుటిఎఫ్ మండల శాఖ అధ్యక్షులు ఎరనాగుల సైదులు అధ్యక్షతన నిర్వహించిన ఈ ఉద్యోగ విరమణ అభినందన సభకు టీఎస్ యుటిఎఫ్ నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ల వెంకటేశం, రాష్ట్ర సాంస్కృతిక కమిటీ కన్వీనర్ నల్ల నరసింహ, జిల్లా కార్యదర్శి వడిత్య రాజు, పిఈటీ అసోసియేషన్ నాయకులు కృష్ణమూర్తి, చంద్రయ్య, శీనివాస్, మండల విద్యాధికారి తరి రాములు, యంఎస్ఓ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీ పాఠశాలను సందర్శించిన జిల్లా విద్యాధికారి

నవతెలంగాణ-హాలియా



సోమవారం అనుముల మండలంలోని కేజీబీవీ పాఠశాలను జిల్లా విద్యాశాఖాధికారి బొల్లారం బిక్షపతి సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆహారము నీరు కలుషితం కాకుండా జాగ్రత్తగా ఉండాలని నాణ్యమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని సిబ్బందికి తెలియజేశారు. విద్యార్థుల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. వర్షాకాలం సందర్భంగా ఏమైనా సమస్యలు పాఠశాలలో ఉన్నచో వెంటనే సమాచారం ఇవ్వాలని విద్యార్థుల ఆరోగ్యం పట్ల ఉపాధ్యాయులు జాగ్రత్తలు వహించాలని ఆయన అన్నారు. అనంతరం తరగతి గదులను వంటగదిలను విద్యార్థులకు అందించే కూరగాయలను వివిధ నిత్యావసర సరుకుల నాణ్యతను పరిశీలించారు.పాఠశాల స్పెషల్ ఆఫీసర్ హైమావతి ,మంజుల, అనుష, కరుణ పాల్గొన్నారు.

రచ్చ బండ కాలనీలో హెల్త్ క్యాంపు

నవతెలంగాణ- నాంపల్లి

భారీ వర్షాలు కురుస్తున్నందున సీజనల్ వ్యాధులు వస్తూ ఉండడంతో నాంపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ ఇస్రాత్ ఉన్నిసా, డాక్టర్ తరుణ్ ఆధ్వర్యంలో నాంపల్లి మండల కేంద్రంలోని రచ్చబండ కాలనీలో హెల్త్ క్యాంపు నిర్వహించారు. సుమారు 70 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. మూడు నాలుగు రోజులుగా జ్వరం వస్తున్న వారిని మెరుగైన వైద్య పరీక్షల కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం గాదెపాక పుష్ప, సూపర్వైజర్ అంజలి, ఏకనాదం, శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి గంజి వెంకటేశం, ఆశ కార్యకర్తలు సునీత, లలిత, కవిత తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ జ్వరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా వైద్యాధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్

నవతెలంగాణ - నాంపల్లి

సీజనల్ జ్వరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ అన్నారు. సోమవారం ఆయన నాంపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఆస్పత్రిలో ఉన్న రోగులను పరిశీలించి వైద్య సేవలు ఏ విధంగా అందుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. సీజనల్ జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని గ్రామస్థాయి నుంచి ప్రతి పల్లెలో జ్వర సర్వే విస్తృతంగా నిర్వహించాలని, సీజనల్ జ్వరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తూ వైద్య శిబిరాలు నిర్వహించాలని వైద్యులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారులు డాక్టర్ ఇస్రాత్ ఉన్నిసా, డాక్టర్ తరుణ్, ఆస్పత్రికి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



రౌడీ షీటర్ల పై నిరంతర నిఘా

- సీఐ రాజశేఖర్ రెడ్డి
- వన్ టౌన్ పరిధిలోని 17 మంది రౌడీ షీటర్ ల బైండోవర్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

రానున్న గణేష్ ఉత్సవాల నేపధ్యంలో నల్గొండ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిది లోనీ 17 మంది రౌడీ షీటర్లకు సోమవారం కౌన్సిలింగ్ ఇచ్చి బైండోవర్ చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ రౌడీ షీటర్ల పై పోలీసుల నిత్యం నిఘా ఉంటుందని, రానున్న గణేష్ ఉత్సవాలలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు చేయాలని ప్రయత్నించిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పోలీస్ స్టేషన్‌కి ప్రతి వారం అందరూ విధిగా హాజరై సంతకాలు చేయాలని, సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రౌడీషీటర్ల కదలికలు ఎప్పటికప్పుడు తమకు చేరతాయని, ఎవరైనా చట్టాన్ని అతిక్రమిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

మండల స్పెషల్ ఆఫీసర్‌గా వేణుగోపాల్

నవతెలంగాణ-మర్రిగూడ

మండల స్పెషల్ ఆఫీసర్‌గా బి వేణుగోపాల్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు.గతంలో ఇక్కడ స్పెషల్ ఆఫీసర్ గా పనిచేసిన డి.ఎల్లయ్య బదిలీపై సూర్యాపేటకు వెళ్లారు.స్పెషల్ ఆఫీసర్‌గా బాధ్యతలు స్వీకరించిన బి.వేణుగోపాల్ ను మండల పరిషత్ కార్యాలయంలో పలు శాఖల అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.



నిజాయితీ చాటుకున్న ఆర్టీసీ సిబ్బంది

నవతెలంగాణ- నార్కట్‌పల్లి

బస్టాండ్ లో సెల్ ఫోన్ మర్చిపోయి వెళ్లిపోయిన ప్రయాణికురాలికి వివరాలు తెలుసుకొని ఆర్టీసీ సిబ్బంది తిరిగి ఇచ్చిన సంఘటన సోమవారం నార్కట్ పల్లి బస్టాండ్లో చోటుచేసుకుంది. స్టేషన్ మేనేజర్ ఎం వి చారి తెలిపిన వివరాల ప్రకారం. నార్కట్ పల్లి బస్టాండులో ఉల్లపల్లి గ్రామం మరిపెడ బంగ్లా. మండలానికు చెందిన నాగమణి తన సెల్ ఫోను బస్టాండ్ లో మర్చిపోయినది. అమ్మాయి వివరాలు తెలుసుకొని ఆ అమ్మాయికి ఫోనును తిరిగి ఇచ్చినట్లు పేర్కొన్నారు .



4న కలెక్టరేట్ ఎదుట నిరసన దీక్షను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-క్లాక్‌టవర్

ఈ నెల కలెక్టరేట్ ఎదుట చేపట్టే నిరసన దీక్షను విజయవంతం చేయాలని జాతీయ మాల మహానాడు నేషనల్ స్టీరింగ్ కమిటీ మెంబర్ గోలి సైదులు కోరారు. సోమవారం స్థానిక జిల్లాపరిషత్ విశ్రాంతి భవనంలో మాల మహానాడు నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యస్సీ, ఉపవర్గీకరణ కు రాష్ట్రాలకు స్వేచ్ఛ కల్పిస్తూ ఇచ్చిన సుప్రీం తీర్పును నిరసిస్తూ అగస్టు దేశంలోని వివిధ దళిత మాల సంఘాలు అన్ని కలిసి ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితిగా ఏర్పడి ఈనెల 4వ తేదీన అన్ని జిల్లాలలోని కలెక్టర్ కార్యాలయాల ముందు నిరసన దీక్ష చేపడుతున్నట్టు తెలిపారు.మాల, ఉపకులాలు, ప్రజలు అందరూ పెద్ద ఎత్తున హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో యాదగిరి, విజయ్ కుమార్, రవీందర్, యాదగిరి, శ్రీనివాస్, గండమల్ల శ్రీను, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
మంగళవారం | సెప్టెంబర్ 03,2024 | www.navatelangana.com

నేడు సీపీఐ(ఎం) జిల్లా విస్తృతస్థాయి సమావేశం

- హాజరుకానున్న రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం
- జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి



నవతెలంగాణ-సూర్యాపేట

పట్టణంలోని ఎస్. ఎన్. ఆర్ గార్డెన్ లో నేడు మంగళవారం సిపిఐఎం పార్టీ జిల్లా విస్తృత స్థాయి సమావేశం జరుగుతుందని జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఐఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, మల్లు లక్ష్మిలు హాజరవుతున్నారని పేర్కొన్నారు. ఈ సమావేశానికి సిపిఐఎం జిల్లా కమిటీ సభ్యులు, మండల, పట్టణ కార్యదర్శులు, మండల, పట్టణ కమిటీ సభ్యులు, జిల్లా ప్రజా సంఘాల ఫ్రాక్షన్ కమిటీ సభ్యులు,ప్రజా ప్రతినిధులు సమావేశానికి హాజరుకావాలని కోరారు.

నల్ల బెల్లం పట్టివేత వ్యక్తి పై కేసు నమోదు

నవతెలంగాణ-మద్దిరాల



సారా బెల్లం పట్టుకొని వాహనం సీజ్ చేసి వ్యక్తి పై కేసు నమోదు చేసిన సంఘటన గోరంట్ల స్టేజి సమీపంలో చోటు చేసుకుంది. ఎస్సై యం. వీరన్న తెలిపిన వివరాల ప్రకారం మామిండ్ల మడవ గ్రామానికి చెందిన షేక్ సైదులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, చిత్తూరు నుండి నాటు సారాయి తయారు చేయుటకు ఉపయోగించే నల్ల బెల్లం (60) బస్తాలు సుమారు (30) క్వింటాళ్ల నల్లబెల్లంను కలిగిరి మండలం దూదేకులపల్లి గ్రామానికి చెందిన కాములూరి బావాజీ, నాగురి తారీఫ్‌తో వాహనం నెంబర్ AP36V 9614తో షేక్ సైదులు మామిండ్లమడవ గ్రామానికి అక్రమంగా రవాణా చేస్తుండగా గోరెంట్ల స్టేజ్ సమీపంలో ఎస్ఐ తమ సిబ్బందితో వాహనాలు తనికి నిర్వహిస్తుండగా వాహనం లో నల్ల బెల్లం పట్టుకొని వాహనం సీజ్ చేసి వ్యక్తి పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

రైతులకు పంట నష్టపరిహారం చెల్లిస్తాం

- నీటిపారుదల శాఖ మంత్రి నలమాదఉత్తంకుమార్ రెడ్డి



నవతెలంగాణ-కోదాడరూరల్

రైతులకు పంట నష్టపరిహారం కేబినెట్‌లో చర్చించి చెల్లిస్తామని రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి నలమాల ఉత్తం కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం నడిగూడెం మండలపరిధిలోని రామచంద్రపురం గ్రామం వద్ద సాగర్ ఎడమకాలువకు గండి పడడం, అలాగే కొనసా గుతున్న వరద ఉధృతిని ఆయన ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి, జిల్లా అధికారులతో కలిసి పరి శీలించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో, భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని, రాష్ట్ర ప్రభుత్వం రెడ్ అలెర్ట్ ప్రకటించిందన్నారు.ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం కొన్ని జాగ్రత్తలు తీసుకున్నప్పటికీ, దురదృష్టవశాత్తు తెలంగాణ రాష్ట్రంలోనే, కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గంలలో, అత్యధిక వర్షపాత నమోదై, ఇద్దరు ప్రాణాలు కోల్పోవడం, చాలామంది ఇళ్లలో వరదనీరు చేరడం బాధాకరమన్నారు. వీటన్నింటికీ కలిపి రిలీఫ్ చర్యలు తీసుకుం టున్నామన్నారు.అలాగే సాగర్ ఎడమ కాలువ నీటిపై పాలేరు నుంచి బ్యాక్‌వాటర్ పెరిగి కాలువ కట్టలు మెత్తబడి ఎడమ కాలువకు గండి పడిందన్నారు.దీంతో 300 ఎకరాల పంటపొలాలపైకి నీళ్లువెళ్లాయి కానీ, అదృష్టవశాత్తు ఊర్లోకి వరద నీరు పోలే దన్నారు. ఈ 300 ఎకరాలకు నష్టపోయిన రైతులందరికీ ముఖ్యమంత్రితో మాట్లాడి తగిన నష్టప రిహారం అందేలా ఏర్పాటు చేస్తానన్నారు. వరద ఉధృతి కొంచెం తగ్గిన తర్వాత వారం రోజుల్లో ఎడమ కాలువ మరమ్మతులు చేపడ్తామన్నారు.ఈ కాలువ దగ్గర ఉన్న బిడ్జిని క్లోజ్ చేస్తామన్నారు.రాష్ట్ర ప్రజలంతా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వారి వెంట టీపీసీసీ డెలిగేట్స్ చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడి, జిల్లా అధికారులు, నడిగూడెం మండల నాయకులు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రహరి గోడ కూలి ఇండ్లు కోల్పోయిన బాధితులను ఆదుకోవాలి

- సుధాకర్ పివిసి యాజమాన్యమే బాధ్యత వహించాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి డిమాండ్



నవతెలంగాణ-సూర్యాపేట

గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల పట్టణంలోని సుందరయ్యనగర్‌లో సుధాకర్ పివిసి కంపెనీకి చెందిన ప్రహరి గోడ కూలి ఇండ్లు నేలమట్టమై నిరాశ్రయులుగా మిగిలిన కుటుంబాలను ఆదుకోవాలని, ఈ ఘటనకు యాజమాన్యమే బాధ్యత వహించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి డిమాండ్ చేశారు. ప్రహరీ గోడ కూలి నేలమట్టమైన ఇండ్లతో పాటు గాయలైన కుటుంబాలను సోమవారం స్థానిక సుందరయ్య నగర్ లో ఆ పార్టీ బృందం ఆధ్వర్యంలో పరామర్శించిన అనంతరం ఆయన మాట్లాడారు. సుందరయ్య నగర్ లో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం వల్ల అకాల వర్షాలతో ఇండ్లు నీట మునిగాయని తెలిపారు. ప్రతి ఇంట్లోకి మోకాల్ల లోతు నీళ్లు చేరి ఇంట్లోని నిత్యవసర సరుకులు, ఇతర సామాగ్రి పాడైపోయాయని పేర్కొన్నారు. సుందరయ్య నగర్ ను ఆనుకొని ఉన్న సుధాకర్ పివిసి కంపెనీ ప్రహరీ గోడ వర్షాల మూలంగా దాదాపుగా 10 ఇండ్ల మీద కూలడంతో అందులో నివసిస్తున్న పేదలకు కాళ్లు చేతులు విరిగి గాయాల పాలయ్యారని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రహరి గోడ నిర్మాణం చేసే సందర్భంగా సరైన డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయకపోవడంతో వర్షాలకు ప్రహరీ గోడ కూలిపోయిందన్నారు. ఈ ఘటనకు సుధాకర్ పివిసి కంపెనీ బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.ప్రహరి గోడ కూలడంతో ఇండ్లు కోల్పోయి నిలువ నీడలేని వారికి వెంటనే ఇండ్లు నిర్మించి ఇవ్వాలన్నారు.నష్టపోయిన బాధితులకు నెల రోజుల వరకు బియ్యం,నిత్యవసర సరుకులు అందించాలని డిమాండ్ చేశారు. ప్రహరి గోడ కూలి మీద పడడంతో గాయాల పాలైన వారికి మెరుగైన చికిత్సను అందించాలని కోరారు. ప్రభుత్వ అధికారులు తక్షణమే సహాయక చర్యలు చేపట్టి పేదలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు,కోట గోపి ,జిల్లా కమిటీ సభ్యులు జె.నరసింహారావు వీరబోయిన రవి సుందరయ్య నగర్ శాఖ కార్యదర్శి మొక్కిర్ల వెంకన్న, సభ్యులు పార్వతమ్మ, వెంకటమ్మ, రామతార,ఏసోబు,పిచ్చయ్య,చిన్నా తదితరులు పాల్గొన్నారు.

నీటి మునిగిన వరి పంటలు పంటలను పరిశీలించిన ఏఓ

నవతెలంగాణ-మునగాల



రెండు రోజులుగా మండలంలో కురిసిన భారీ వర్షాలకు వరి పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. వాగులవెంట వరద ప్రవాహం పెరగడంతో వరి పంట మునిగిపోయాయి. సోమవారం నీట మునిగిన పంటలను మండల వ్యవసాయ అధికారి బుంగా రాజు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 558 ఎకరాలలో వరి పంట నీటమునిగిందన్నారు.ఈ మేరకు ప్రాథమిక అంచనా వేసి జిల్లా అధికారులకు నివేదిక అందించినట్లు తెలిపారు.మరో రెండు లేక మూడు రోజులు వర్షం కురవకపోతే మళ్లీ ఈ వరి పంటలు తేలి సాధారణస్థితికి వచ్చే అవకాశం వుంటుందని చెప్పారు.

మురుగు నీటి కాల్వ నిర్మాణానికి పరిశీలన

నవతెలంగాణ-అర్వపల్లి



మండల కేంద్రంలోని స్థానిక స్వూర్బా గాంధీ విద్యాలయాన్ని ప్రతి ఏటా వర్షం వచ్చినప్పుడు విద్యార్థులకు ఇబ్బంది ఏర్పడంతో శాశ్వత పరిష్కారం కోసం వర్షం నీరు బయటకు వెళ్లడానికి పరిశీలించారు. ఐబి డి ఇ పిచ్చయ్య, పి ఆర్ డి ఇ బాబురావు, ఎంఈఓ బాలు నాయక్ సందర్శించారు. కేజీబీవీ నుంచి మెయిన్ రోడ్డు వరకు కాల్వని నిర్మించి నీళ్ల పోయేలా చూడడానికి సర్వే చేశారు. ప్రతి పాదనలు తయారుచేసి ఎమ్మెల్యే సామేలుకు అందజేయను న్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అని రెడ్డి రాజేందర్‌రెడ్డి, నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, శిగనజీర్, నాయకులు పాల్గొన్నారు. మండల కేంద్రంలోని పలు గ్రామాల్లో చెరువులు, కుంటలు అలుగు పోసాయి. వర్షంతో పలుచోట్ల వరి పంట నీటిలో మునిగిపోయింది. దీంతో కౌలు తీసుకున్న రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలుచోట్ల పత్తి పంట నేలకొరిగింది.

వరదల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- తుంగతుర్తి శాసనసభ సభ్యులు మందుల సామెల్



నవతెలంగాణ-నూతనకల్

గత రెండు రోజులుగా నిరంతరంగా కురుస్తున్న భారీ వర్షానికి కోతకు గురి అయిన గుండ్ల సింగారం బ్రిడ్జిని తుంగతుర్తి శాసనసభ సభ్యులు మందుల సామెల్ సోమవారం పరిశీలించారు. పాక్షికంగా కోతకు గురి అయిన రోడ్డుపై జాగ్రత్తగా వాహనాలను నడపాలని సూచించారు ఉధృత పెరిగితే బ్రిడ్జిపై వాహనాలను రాకపోకలను అన్నారు కోతకు గురి అయిన రోడ్డును బ్రిడ్జిని వెంటనే మరమ్మతులు చేయించేలా కృషి చేస్తామని అన్నారు ఇప్పటికే గతంలో ఇప్పటికే బ్రిడ్జి పునర్నిర్మాణం కోసం సుమారు 15 కోట్ల నిధులు విడుదల అయ్యాయని త్వరలోనే మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రడ్డిచే శంకుస్థాపన చేయించి పునర్నిర్మాణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని అన్నారు. అనంతరం బిక్కుమల్ల మాజీ సర్పంచ్ కొమ్ము నాగేశ్వరరావు అనారోగ్యంతో మృతి చెందడంతో అంత్యక్రియల్లో పాల్గొని మృతునికి సంతాపం తెలిపి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు సంతాపం వ్యక్తం చేసిన వారిలో తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి పార్టీ జిల్లా నాయకులు కట్టమల్లారెడ్డి మండల నాయకులు, పాల్వాయి నాగరాజు పన్నాల మల్లా రెడ్డి, సైదిరెడ్డి, సాబాదివాసు దేవరెడ్డి బద్దం వెంకట్ రెడ్డి మెంచు చక్రయ దరిపల్లి వీరన్న అనంతుల శ్రీను గునిగంటి వెంకన్న, ఇరుగు కిరణ్ ఉన్నారు.

గుడిసెలేసుకొని జీవిస్తున్న పేదలకు పట్టాలు ఇవ్వాలి

- కొత్తపల్లి శివకుమార్ సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి
- కలెక్టరేట్ ఏవో సుదర్శన్ రెడ్డికి వినతిపత్రం అందజేత



నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

సూర్యాపేట జిల్లా చివేముల మండలం కుడకుడ లోని ప్రభుత్వ భూమి సర్వేనెంబర్ 126 లో నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధి సర్వేనెంబర్ 243,244 లో గుడిసెలు వేసుకొని జీవిస్తున్న పేదలకు శాశ్వత పట్టాలు ఇవ్వాలని సీపీఐ(ఎం.ఎల్)మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ అన్నారు. సోమవారం సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ అధ్వర్యంలో కలెక్టరేట్ ఏఓ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాల నుండి సూర్యాపేట,నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకొని జీవిస్తున్న పేద ప్రజలకు పట్టాలు ఇవ్వాలని గత ప్రభుత్వంలో మంత్రి జగదీశ్వర్ రెడ్డికి, కలెక్టర్లకు, ఎమ్మార్వోలకు అనేకసార్లు వినతిపత్రాలు ఇచ్చినా పట్టించుకోకుండా గుడిసెలను తీసివేసి, అక్రమ కేసులు పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత అదే ప్రభుత్వ భూములలో పేదలు వేసుకొని జీవిస్తున్నారు.ఇదే విషయమై సీఎం రేవంత్ రెడ్డి గారికి రెవిన్యూ మినిస్టర్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి రెడ్డి,సూర్యాపేట జిల్లా ఇఇన్‌చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరావు గారికి, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి, మా పార్టీ నాయకులు తెలియజేయగా సానుకూలంగా స్పందించి,అర్హులైన పేదలకు పట్టాలి ఇవ్వమని కలెక్టర్ కి తెలియజేశాడు అన్నారు. విషయంపై గతంలో మూడుసార్లు కలెక్టర్ గారిని కలిస్తే త్వరలో ఎంక్వయిరీ చేసి పట్టాలిస్తానని చెప్పారన్నారు. కలెక్టర్ స్పందించి అర్హులైన పేదలకు సోషియో ఎకానమిక్ సర్వే జరిపి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు కారింగుల వెంకన్న, పేర్ల నాగయ్య, గొడ్డలి నర్సయ్య, పిడిఎస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్,మాస్ లైన్ పార్టీ డివిజన్ నాయకులు పెడమర్తి లింగయ్య, ఎస్కె సయ్యద్,ఎస్కె వాజిద్,రాంజీ, పార్టీ టౌన్ కార్యదర్శి గులాం హుస్సేన్, అంజయ్య, జ్ఞాన సుందర్ తదితరులు పాల్గొన్నారు.

ఎడమ కాలువకు పడిన గండిని పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-కోదాడరూరల్

నడిగూడెం మండలపరిధిలోని కాగిత రామ చంద్రపురం వద్ద నాగార్జునసాగర్ ఎడమ కాలువకు పడిన గండిని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులకు జరిగిన పంట నష్టాన్ని అంచనా వేసి నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. బాధితులకు పునరావాస చర్యలు ముమ్మరం చేసి వారి ప్రాణాలను కాపాడాలని కోరారు.వరద బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వరద కారణంగా పంట నష్టాన్ని రైతులను అడిగి తెలు సుకున్నారు. ప్రభుత్వం వెంటనే వర దనష్టాన్ని ప్రకటించి ప్రతి వరద బాధితున్ని రక్షించాలని తెలిపారు. రైతులకు పంటనష్టాన్ని వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నివాసాలు కోల్పోయి ఇబ్బందులు పడుతున్న ప్రజానీకానికి ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకొని వారికి సహాయం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆయన వెంట పలువురు నాయకులు, కార్యకర్తలు, రైతులు ఉన్నారు.



పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు

నవతెలంగాణ-నేరేడుచర్ల

నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో జనసేన హుజూర్నగర్ నియోజకవర్గ ఇంచార్జ్ సరికొప్పుల నాగేశ్వరావు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి సినీ నటుడు కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. 56 కేజీ ల కేక్ తో పుట్టినరోజు వేడుకల స్థానిక ప్రధాన కూడలి లో కేక్ కట్ చేయడం జరిగింది. నూతనంగా నిర్మించిన అయ్యప్ప స్వామి ఆలయం లో అయ్యప్ప స్వాముల మాల ధరించిన, వారికి మరియు జనసైనకులకి అన్న దానకార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ లో కూడా రాబోయే రోజుల్లో జనసేన పార్టీ బలోపేతం అవ్వాలని జన సైనికులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో కొమ్మ రాజు శ్రీను, సాయి చరణ్, కీసర నరేష్, చారి నాగ, మధు, యశ్వంత్, చందు, రాకేష్, అంజి, ఫహీం, వెంకన్న, కాలం సైదులు, రాంతుల్లా మొదలగు జనసైనికులు పాల్గొన్నారు.

వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన ఎమ్మెల్యే మందుల సామేల్

నవతెలంగాణ-మద్దిరాల

గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలు, చెరువులు, కుంటలు, రోడ్లు ఇండ్లను శాసన సభ్యులు మందుల సామేల్ సోమవారం పరిశీంచారు. అనంతరం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారీ వర్షాలకు రైతులు తీవ్రంగా నష్టపోయారని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల పట్ల సానుకూలంగా వున్నారని పంట నష్టం పోయిన రైతులను ఆదుకుంటామని,భారీ వర్షాలకు దెబ్బ తిన్న రహదారులను, చెరువులను కుంటలను వెంటనే మరమ్మతు చేసే విధంగా చర్యలు తీసు కుంటామని అన్నారు.రైతులు అదర్య పదొద్దని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు. కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పచ్చిపాల వెంకన్న, మండల సేవాదళ్ అధ్యక్షుడు వల్లపు రమేష్, చామకురి శ్రీనివాస్, ఎల్లు అశోక్ రెడ్డి, వల్లపు అవిలయ్య కుందూరు చంద్రశేఖర్ రెడ్డి,తీకుళ్ళ సుధాకర్ రెడ్డి,కోటేశ్, భూతం లింగయ్య, అశోభ్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర సరిహద్దుల్లో అన్నదానం

నవతెలంగాణ-కోదాడరూరల్



కోదాడ మండల పరి ధిలోని రామాపురం క్రాస్‌రోడ్ వద్ద పాలేరు వాగు దాటలేక ఇబ్బందులు పడు తున్న ఆంధ్రాకు వెళ్లాల్సిన 300 మంది వాహనదారులకు అన్న దాన కార్యక్రమం 31వ వార్డ్ కౌన్సిలర్ తిప్పిరిశెట్టి సుశీల రాజు ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనేకమంది ఆంధ్రాకు వెళ్లాల్సిన వాహనదారులు పాలేరు వాగు ఉధృతికి వాగు దాటలేక అనేక ఇబ్బందులు పడుతున్నారు.ఆకలితో అలమటించడంతో స్పందించి సుమారు 300 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించామన్నారు.ఈ కార్యక్రమంలో గంగవరపు లీల, ఎస్.ఉష, ఎం.వర్మ, టీ.మమత, భవాని తదితరులు పాల్గొన్నారు.

నీట మునిగిన పంటలు

- ఉధృతంగా ప్రవహిస్తున్న చెరువులు, కుంటలు
- ప్రభుత్వం ఆదుకోవాలన్న రైతులు



నవతెలంగాణ-చివ్వెంల

మూడు రోజులుగా ఏకధాటిగా కురుస్తున్న వర్షాలకు జనజీవనం స్తంభించిపోయింది. దీంతో ప్రజల రోజువారీ దినచర్య ఆగిపోయింది. శుక్రవారం సాయంత్రం నుంచి మొదలైన వర్షం శనివారానికి తీవ్ర రూపం దాల్చడంతో అన్ని పాఠశాలలకు, ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు ప్రకటించారు. వర్షపు నీటి ఉధృతికి పలు ప్రాంతాల్లోని చెరువులు, కుంటలు, వాగులు ఉప్పొంగి ప్రవహించాయి. దీంతో ఆయా మార్గాలకు రవాణా వ్యవస్థ నిలిచిపోయింది. ఈదురు గాలులు తోడవటంతో పలు చోట్ల చెట్లు నేలకూలాయి. లోతట్టు ప్రాంతాల్లోకి వర్షపు నీరు చేరడంతో మండలంలోని అక్కలదేవి గూడెం, పచ్యా తండా, చందుపట్ల, వట్టిఖమ్మం పహాడ్, మొగ్గయ్య గూడెం, భీమ్లా తండా, తదితర గ్రామాల్లోని ప్రజలు చెరువుకు దగ్గరలో ఉన్న గృహాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి.

నదిలా ప్రవహిస్తున్న వాగులు..

భారీ వర్షాలకు పలు ప్రాంతాల్లో వాగులు వంకలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. మండలంలోని చందుపట్ల, తిమ్మాపురం, అక్కలదేవిగూడెం వద్ద చెరువులు అలుగు పోస్తుండడంతో వర్షపు నీరు ఉధృతంగా ప్రవహించడంతో చందుపట్ల-తిమ్మాపురం, మోదీన్‌పురం-ఖాసీం పేట మార్గంలో రాకపోకలు నిలిచిపోయాయి.

నీట మునిగిన పంటలు జలమయమైన లోతట్టు ప్రాంతాలు..

వర్షపు నీటి ఉధృతికి మండలంలో వేలాది ఎకరాల్లో పంట నీట మునిగింది. వాగులు చెరువులు సమీప పొలాల్లో అయితే అడుగు మేర వర్షపు నీరు ప్రవహిస్తోంది. పత్తి పంట పిందె దశలో ఉండగా కురుస్తున్న అకాల వర్షంతో తమకు నష్టం వాటిల్లుతుందని రైతులు వాపోతున్నారు.

గుండ్ల సింగారం బ్రిడ్జికి పొంచి ఉన్న ప్రమాదం

నవతెలంగాణ-నూతనకల్



వెంటనే పునర్నిర్మాణం చేపట్టాలి సిపిఎం మండల కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి సుమారు ఆరు దశాబ్దాల క్రితం నిర్మించిన గుండ్ల సింగారం బ్రిడ్జి నిన్నటి వర్షా వరద తాకిడికి కోతకు గురై బ్రిడ్జిపై వెళ్లే వారికి ప్రమాదం పొంచి ఉన్నట్లుగా కనిపిస్తుంది. ఒకేసారి భారీ వర్షం రావడంతో పాలేరు వాగుపై నిర్మించిన ఈ బ్రిడ్జి పైనుండి సూర్యాపేట వరంగల్ హనుమకొండ మహబూబాబాద్ లకు ప్రధాన రహదారిగా ఉండే ఈ ప్రదేశంలో సిమెంటు, ఇసుక, మట్టి వంటి అనేక భారీ లారీలు అనునిత్యం ప్రయాణం చేస్తుంటాయి రోడ్డు రవాణా నిబంధనలను ఉల్లంఘించి అధిక బరువుతో లారీలు ప్రయాణించడంతో బ్రిడ్జి ముందు భాగంలో ఇంతకుముందే లోతైన గుంటలు ఏర్పడ్డాయి ఈ వర్షానికి వరద కోతకు గురై మట్టి కొట్టుకపోయింది ప్రమాదం ఎప్పుడైనా జరగవచ్చని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ఉన్నత అధికారులు స్పందించి భారీ లారీలను నిలిపివేయాలని, ప్రమాద సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. వెంటనే బ్రిడ్జి పునర్నిర్మానం చేపట్టాలి. సిపిఎం మండల కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి శిథిలావస్థకు చేరుకున్న గుండ్ల సింగారం బ్రిడ్జిని వెంటనే పునర్నిర్మానం చేపట్టి ప్రమాద భారీ నుండి ప్రయాణికులను కాపాడాలని ప్రభుత్వాన్ని సిపిఎం మండల కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి, డిమాండ్ చేశారు వరద ఉధృత తగ్గగానే వెంటనే నూతన బ్రిడ్జినిఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.సూర్యాపేట వరంగల్ హనుమకొండ ఇ టు బంగ్లా మహబూబాబాద్ బస్సులు అనేకం ప్రయాణిస్తాయని ప్రయాణికులకు ఆటంకం కలగకుండా వెంటనే బ్రిడ్జిని నిర్మించాలని కోరారు.


బీసీ సమగ్ర కుల గణన తక్షణమే చేపట్టాలి

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

బీసీ సమగ్ర కుల గణన తక్షణమే చేపట్టాలని 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చిన తర్వాత స్థానిక ఎన్నికలు నిర్వహించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ పిలుపుమేరకు బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు చలమల్ల నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు సంఘం నాయకులతో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత అసెంబ్లీ ఎన్నికల ముందు బీసీ కుల గణన చేసి, బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో42 శాతం రిజర్వేషన్లు ఇచ్చిన తర్వాత ఎన్నికలు నిర్వహిస్తానని,ఆరు నెలల్లో కులగన పూర్తి చేస్తామని,హామీ ఇచ్చి కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టడం జరిగింది అని అన్నారు.అధికారంలోకి వచ్చి 9 నెలలు అవుతున్నా కుల గణన ను పట్టించుకోకుండా రేపు మాపు అని ప్రకటనలు చేస్తూ కాలం వెళ్ళబుచుతూ బీసీల ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చి, బీసీలను మభ్యపెట్టి మోసం చేస్తున్నారు అని అన్నారు. కాంగ్రెస్ అగ్రనేత అయిన రాహుల్ గాంధీతో ప్రకటించి, ఓడ దాటి దాకా ఓడ మల్లయ్య ఓడ దాటిన తర్వాత బోడ మల్లయ్య అన్న చందంగా రేవంత్ రెడ్డి వ్యవరిస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర నాయకులు తన్నీరు రాంప్రభు,జిల్లా గౌరవ అధ్యక్షులు బైరు వెంకన్న గౌడ్,తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి అప్పం శ్రీనివాసరావు,జిల్లా ప్రధాన కార్యదర్శి భూపతి నారాయణ గౌడ్,కార్యదర్శి గొట్టిపర్తి శ్రీకాంత్,విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నిద్ర సంపత్ నాయుడు, జెంపాల వెంకటేశ్వర్లు,పంతంగి సాలయ్య,దాసరి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎంపీపీ పిడమర్తి రమేశ్‌బాబు మృతి

నవతెలంగాణ-కోదాడరూరల్



మాజీ ఎంపీపీ పిడమర్తి రమేశ్‌బాబు సోమవారం అనారోగ్యంతో వారి నివాసంలో సోమవారం మృతి చెందారు. మండలపరిధిలోని గణపవరం గ్రామానికి చెందిన రమేష్‌బాబు రాజకీయాల్లో వార్డు సభ్యుడిగా,గ్రామ ఉపసర్పంచ్‌గా, కోపరేటివ్‌చైర్మెన్‌గా, సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్‌గా గణపవరం గ్రామాన్ని కోదాడ ఎంపీపీగా మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించి ప్రజలకు వారు విశేష సేవలు అందించారని పలువురు కొనియాడారు. మృతదేహాన్ని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎర్నేనిబాబు, గ్రామ తాజా మాజీ సర్పంచ్ పొట్ట విజయకిరణ్, తాజా మాజీ ఎంపీటీసీ హిమబిందు సుమన్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సీతారాంరెడ్డి, చిన్నకోటయ్య, సందర్శించి నివాళులర్పించారు.

వరద బాధితులకు నష్టపరిహారం అందించాలి

నవతెలంగాణ-కోదాడరూరల్



వరద బాధితులకు నష్టపరిహారం అందించాలి అని మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. సోమవారం అనంతగిరి మండల పరి ధిలోని గొండ్రియల వరద బాధిత కుటుంబాలను పరా మర్శించి వారు మా ట్లాడారు. అల్పపీడం కారణంగా ఎడతెరిపి లేకుండా కురిసిన వర్ష ప్రభావానికి గొండ్రియాలని ఆనుకొని ఉన్న పాలేరు ఉగ్రరూపం దాల్చి ందన్నారు. దీంతో ఎస్సీ బీసీ జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాల లు, గ్రా మప ంచాయతీలు పూర్తిగా నీటము నిగా యన్నారు. నీటమునిగిన కుటు ంబాలను పరామర్శించి వారితో మాట్లాడుతూ నష్టం జరిగిన కుటుంబాలకు తగిన నష్టపరిహారం అందేదాక పోరాటం చేస్తామని హామీ ఇచ్చారు. కలెక్టర్, తహ సీల్దార్‌తో చరవాణితో మా ట్లాడారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నల్లా భూపాల్‌రెడ్డి,మండల యూత్‌అధ్యక్షులు గంగురిసంతోష్, మాజీ ఎంపీటీసీ మన్నె కృష్ణవేణి, హరీష్, నెల కుర్తి ఉషారాణి, హను మంతరావు ,ఎస్టీ సెల్ అధ్యక్షులు భూక్యాబోస్, పి.వీరయ్య, షేక్ అస్సాం, మన్నె వెంకటయ్య, నేలకుర్తి ఉపేందర్, నేలకుర్తి నవీన్, కలకొండ లచ్చయ్య, నాగేష్, ఏలూరు, నాగయ్య, పెద్దనాటి మురళి పాల్గొన్నారు.

ఇంటిపై వేప చెట్టు కూలి ఇల్లు ధ్వంసం



నవతెలంగాణ-నేరేడుచర్ల

నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డు కమలానగర్ లో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు సుమారు 50 సంవత్సరాల పై గల వేపచెట్టు తాళ్ల అనంతరెడ్డి తండ్రి వీరారెడ్డి ఇంటి పై పడి ఇల్లు ధ్వంసమైనది. ఇంటిలోని గోడలు పూర్తిగా నేలమట్టమయ్యాయని ఇంటిలోని ఫర్నిచర్ పూర్తిగా దెబ్బతిన్నదని సుమారు లక్ష రూపాయల నష్టం వాటిల్లందని బాధితులు తెలిపారు. ప్రభుత్వం తమకు జరిగిన నష్టాన్ని అందించి ఆదుకోవాలన్నారు.

మట్టిఇండ్లలో నివాసముండే ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

- కార్యదర్శి రామాంజరెడ్డి

నవతెలంగాణ-బొమ్మలరామారం

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా పాత ఇండ్లలో అప్రమిత్తంగా ఉండాలని మండలంలోని మర్యాల గ్రామ కార్యదర్శి రామాంజరెడ్డి అన్నారు.సోమవారం గ్రామంలో ఇంటింటికి



తిరుగుతూ తడిసిన పాత ఇండ్లు,మట్టి మిద్దెలు పడిపోయి ప్రాణహాని జరిగేందుకు అవకాశం ఉందన్నారు.అలాంటి ఇండ్ల నుండి ప్రజలను తక్షణమేఖాళీ చేసి గ్రామాల్లో ఉన్న పాఠశాలలో ఉండాలని సూచించారు.ఎలాంటి ఇబ్బందులు ఉన్నా అందుబాటులో ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కారోబార్ జావిద్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

- ఏడీపీహెచ్ఓ మనోహర్

నవతెలంగాణ-రామన్నపేట



భారీ వర్షాలు కూడా కురిసే సూచన ఉన్నందున వైద్య సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉండాలని ఏడీపీహెచ్ఓ మనోహర్ సూచించారు.సోమవారం మండలం లోని మునిపంపుల ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.రోగులతో మాట్లాడారు. సీజనల్ వ్యాధులు వస్తున్నందున రోగులకు అందుబాటులో ఉండి తగిన చికిత్స నిర్వహించాలన్నారు.డెంగ్యూ, వైరల్ ఫీవర్, ఇతరత్రా వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలన్నారు.తహసీల్దార్ లాల్ బహదూర్‌తో వర్షాలపై చర్చించారు.ఆస్పత్రిలోని రికార్డులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో డీఐఓ రామకృష్ణ, మండల వైద్యాధికారి అశ్వినికుమార్ పాల్గొన్నారు.

వర్షాలు ఉన్నందున కాలువల వద్ద అప్రమత్తంగా ఉండాలి

- కలెక్టర్ హనుమంతు కే.జెండగే

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి, బీబీనగర్



భారీ వర్షాలు, వరదలు ఉన్నందున బ్రిడ్జిలు, కాజువేలు, కల్వర్టుల వద్ద అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ హనుమంత్ కే.జెండగే అధికారులను ఆదేశించారు.సోమవారం బీబీనగర్ మండలం రుద్రవెల్లి బిడ్జిని ఆయన సందర్శించి మూసీనది ఉధృతిని పరిశీలించారు.వరదలు ఎక్కువగా ఉన్నందున బిడ్జిపై ఎవరిని అనుమతించవద్దని, చేపల వేటకు మత్స్యకారులను వెళ్లనివ్వవద్దని, బారికేడింగ్ బందోబస్తుతో అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించారు. వాగులు, వరద నీరు పొంగి పొర్లుతున్నందున వాటి దగ్గరకు వెళ్లవద్దని ప్రజలను కోరారు. ముఖ్యంగా సెల్ఫీలు, ఫొటోలు తీసుకోవద్దని కోరారు. అనంతరం పోచంపల్లి మండలం రామానందతీర్థ ఇనిస్టిట్యూషన్ సందర్శించి వృతివిద్యా కోర్సులలో శిక్షణ పొందుతున్న విద్యార్థులతో మాట్లాడారు.కోర్సులకు సంబంధించిన అంశాలను వారిని అడిగి తెలుసుకున్నారు. వృతి విద్యా కోర్సులను సద్వినియోగం చేసుకొని నైపుణ్యం సాధించాలని తెలిపారు. విద్యార్థినీ విద్యార్థుల వసతి గృహాలలో వారికి అందిస్తున్న భోజనవసతి సౌకర్యాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో బీబీనగర్ తహసీల్దార్‌శ్రీధర్, పోచంపల్లి తహసీల్దార్ బేగంపేట శ్రీకాంత్‌రెడ్డి, ఎంపీడీఓ భాస్కర్‌రావు, మండల పంచాయతీ అధికారులు పాల్గొన్నారు.

ఖలీల్‌ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సునీత

నవతెలంగాణ-ఆలేరుటౌన్



హైదారాబాద్‌లో హయత్ నగర్ (కృష్ణవేణి) హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు ఖలీల్‌ను ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి సోమవారం పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితి గురించి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు.కుటుంబసభ్యులు ధైర్యంగా ఉండాలని, ఖలీల్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

దెబ్బతిన్న నారాయణగిరి రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలి

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి

రెండు రోజుల నుండి కురుస్తున్న వర్షాల వల్ల మండల.వ్యాపితంగా రోడ్లు ,పంట పొలాలు దెబ్బతిన్నాయని అందులో భాగంగానే పోచంపల్లి నుండి నారాయణగిరికి పోయే రోడ్డు పూర్తిగా దెబ్బతిందని, వెంటనే మరమ్మతులు చేపట్టాలని పీవైఎల్ జిల్లా నాయకులు పగడాల శివ డిమాండ్ చేశారు.సోమవారం ధ్వంసమైన నారాయణగురి రోడ్డును పీవైఎల్ బృందం పరిశీలించింది.ఈ కార్యక్రమంలో ఎస్.బాల్ రెడ్డి,ఏనుగు శ్రీనురెడ్డి, సామల సత్తిరెడ్డి,శ్రీకాంత్,ఏనుగు జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

బోనమెత్తిన ఆర్యవైశ్య మహిళలు

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండల కేంద్రంలో సోమవారం ఆర్యవైశ్యులు సామూహిక బోనాలను పోచమ్మతల్లికి సమర్పించారు. గడికోటలోని పోచమ్మకు బోనము కుండలో తెచ్చిన నైవేద్యాన్ని సమర్పించారు. ఆర్యవైశ్య మహిళలు సామూహికంగా అమ్మవారికి చీర, జాకెట్, గాజులు సమర్పించారు. బోనంతో తెచ్చిన నైవేద్యం దీపంతో అమ్మవారికి పూజలు చేశారు. మొదటగా బొడ్రాయి వద్ద పుల్లూరు ఉపేందర్ , బుడమ సత్య నారాయణ, గడికోట వద్ద నంగునూరి రాజు , పుల్లూరు ఉపేందర్, గడి మైసమ్మ వద్ద పెద్ది సంతోష్, పుల్లూరు చరణ్‌లు నారికేల సమర్పణ చేసి పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో ఇమ్మడి నర్సింహులు మార్త సంతోష్, నంగునూరు సోమయ్య, బెజగం శ్రీనివాస్ పాల్గొన్నారు.

50 కిలోల బియ్యం అందజేత

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలంలోని నందనం గ్రామానికి చెందిన కొత్తపెల్లి కిష్టయ్య ఇటీవలన అనారోగ్యంతో మరణించగా, ఆయన కుటుంబానికి కాంగ్రెస్ జిల్లా సీనియర్ నాయకులు మెలుగు లక్ష్మయ్య 50 కిలోల ఉచితంగా బియ్యాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో కొత్తపెల్లి శ్రీశైలం, కొత్తపెల్లి నరసమ్మ, కొత్తపెల్లి మాధవి, బొడిగె బాలరాజ్ పాల్గొన్నారు.

దళిత సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షునిగా రవీందర్

నవతెలంగాణ-రామన్నపేట



తెలంగాణ దళిత సంక్షేమ సంఘం నకిరేకల్ నియోజకవర్గ అధ్యక్షునిగా మండలంలోని ఎన్నారం గ్రామానికి చెందిన కక్కిరేణి రవీందర్ ను నియమిస్తూ ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుర్రాల పరమేష్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసి సోమవారం నియామకపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర, జిల్లా నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.సంఘం బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.

సీపీఐ(ఎం) పాలడుగు శాఖ కార్యదర్శిగా పిట్టల చంద్రయ్య

నవతెలంగాణ-మోత్కూరు

మోత్కూర్ మండలం పాలడుగులో సీపీఐ(ఎం) గ్రామ శాఖ 10వ మహాసభ జరిగింది.ఈమహాసభలో శాఖ కార్యదర్శిగా పిట్టల చంద్రయ్యను, సహాయ కార్యదర్శిగా కొంపల్లి గంగయ్య, ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు సోమవారం విలేకర్లకు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ సమస్యలపై పలు తీర్మానాలు చేశారు.



6న సదస్సును జయప్రదం చేయాలి

- మూసీ ప్రక్షాళన, గోదావరి -కృష్ణా జలాల సాధన వేదిక జిల్లా కో-కన్వీనర్‌కొండమడుగు నర్సింహ

నవతెలంగాణ-బీబీనగర్



మూసీ ప్రక్షాళన చేపట్టి గోదావరి, కృష్ణా జల్లాలను అందించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 6న వలిగొండ మండల కేంద్రంలో నిర్వహించే ప్రాంతీయ సదస్సును జయప్రదం చేయాలని మూసి ప్రక్షాళన, గోదావరి -కృష్ణా జలాల సాధన వేదిక జిల్లా కో-కన్వీనర్ కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు.సోమవారం మండల పరిధిలోని ముగ్దంపల్లి గ్రామంలో వేదిక సభ్యులతో కలిసి సదస్సును జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రాన్ని విడుదల చేసి మాట్లాడారు.మూసీనది జిల్లాలోని సగం మండలాల ప్రజలకు సాగు, తాగునీరు అందించే జీవనాధారంగా ఉండేదని కానీ నేడు పాలకుల తప్పుడు విధానాలతో పట్టి పట్టని విధానాలతో నేడు పరిశ్రమల కాలుష్యంతో మురికికూపంగా మారి ప్రజల, రైతుల, వృత్తిదారుల, ప్రాణాలను హరించే విష కాలుష్యం నదిగా మారిందన్నారు.అన్నారు. మూసీ నది పరివాహక ప్రాంతం వెంట 12 వేలకు పైగా పరిశ్రమల నుండి వెలువడే పారిశ్రామిక వ్యర్థాలు హైదరాబాద్ నగరం డ్రయినేజీ నీళ్లు మూసిలో కలపడం వల్ల మూసీ నీరు మొత్తం కలిషితమవుతుందన్నారు.కావున మూసీనదిని ప్రక్షాళన చేసి ప్రత్యామ్నాయంగా గోదావరి ,కృష్ణా జలాలను ఈ ప్రాంతానికి అందించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వేదిక మండల నాయకులు గాడి శ్రీనివాస్, కందాడి దేవేందర్‌రెడ్డి, బండారు శ్రావణ్ రైతులు గొరుకంటి శ్రీశైలం, మాద సంపత్, బండారి శ్రావణ్, బుచ్చి రాములు, తిరుమల చంద్రయ్య, ఐలయ్య, జూపల్లి నరసింహ, డపు స్వామి, సంచు రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఐసీ 68వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



- హాజరైన ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి ఎల్ఐసీ కార్యాలయంలో భారతీయ జీవిత బీమా 68వ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు.మన దేశంలో ఎల్ఐసి చేస్తున్న సేవల గూర్చి కొనియాడారు. ప్రతి ఒక్కరికి ఇన్సూరెన్స్ అవసరమని వారు గుర్తు చేస్తూ పాలసీలు మెచ్యూరిటీ అయిన తర్వాత పాలసీదారులకు సక్రమంగా ఎల్ఐసీ సేవలు నిర్వహిస్తుందన్నారు.దేశానికి కూడా ఎల్ఐసీ సేవలు చాలా ఉపయోగకరంగా ఉంటాయని చెప్పారు.అనంతరం బ్రాంచిమేనేజర్ బలరాం మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి జీవిత బీమా అవసరమన్నారు.ప్రజలు ప్రస్తుతం వాళ్ళంతట వాళ్లే అవగాహన కల్పించుకొని పాలసీలు తీసుకుంటున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ బ్రాంచిమేనేజర్ నాగేశ్వరరావు, ఏవో భాను, స్టాఫ్ నాయకులు బోడ కృష్ణయ్య కొప్పు వెంకటేశం వినోద్, భగవంతు లియాఫీ జోనల్ నాయకులు శ్రీ అన్నం వీరారెడ్డి, బ్రాంచి అధ్యక్షులు కరకాల సుదర్శన్, డివిజన్ నాయకులు అబ్బగాని వెంకట్, ఎదునూరి మల్లేష్, పెంట చంద్రమౌళి, నమిలే రామచందర్,రాంపల్లి వెంకటయ్య, భువనగిరి మున్సిపల్ చైర్మెన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ చైర్మెన్ బర్రె జహంగీర్, అధ్యక్షులు కూర వెంకటేష్ పాల్గొన్నారు.

పాల ఉత్పత్తిదారుల సంక్షేమం పట్టించుకోని పాలకవర్గం

నవతెలంగాణ-రాజపేట

మదర్‌డెయిరీ పరిధిలోని పాడి రైతులకు పెండింగ్ బిల్లులు చెల్లించాలని సీపీఐ(ఎం) మండల శాఖ కార్యదర్శి చిగుళ్ల లింగం కోరారు.సోమవారం రాజపేట మండలకేంద్రంలో విలేకర్లతో మాట్లాడారు.మదర్‌డెయిరీ పెండింగ్ పాలబిల్లులను త్వరగా చెల్లించాలని కోరారు. సుమారు మూడు బిల్లులు పెండింగ్‌లో ఉండడం వల్ల రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. బేగంపేట వెటర్నరీ హాస్పిటల్‌లో డాక్టర్ లేనందున రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, ఒక డాక్టర్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

ఆదిజాంబవంతుల కులపెద్దగా రాంగళ్ల శ్రీనివాస్ రెండోసారి ఏకగ్రీవ ఎన్నిక

నవతెలంగాణ-రాజపేట

నూతనంగా కుల పెద్దమనిషిని ఏకగ్రీవంగా రంగళ్ళ శ్రీనివాస్‌ను రెండోసారి ఎన్నుకున్నట్లు ఎస్సీ మాదిగ ఆదికుల జాంబవంతుల కులస్తులు తెలిపారు. సోమవారం వివరాలు చెప్పారు.ఎస్సీ మాదిగ కుల పెద్దమనిషిగ రామ్ గొల్లశ్రీనివాస్ రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని, కుల పెద్ద మనుషుల సమక్షంలోఎన్నిక జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రామ్‌గొల్ల రాజనర్సు, కొలకాడు పెద్దోళ్ల ప్రభాకర్, కోయ రాజనర్సు కోయ, ఉపేందర్ కోయ, మధు ,యూత్ అధ్యక్షులు కోయ జాన్‌బోయ, బాలరాజు, రాంగోళ్ల మల్లేశం, సగ్గు యాదగిరికోయ, కనుక ఎర్రబాబు, కృష్ణ, ఆంజనేయులు, కర్ణాకర్, కార్తీక్, యాకూబ్ ,మల్లేశం ఎన్నుకున్నారు.ఎస్సీ మాదిగ ఆది జాంబవంతుల కులపెద్ద మనిషి రామ్ గొల్ల శ్రీనివాస్‌ను ఎన్నుకోవడం తమకు సంతోషంగా ఉందన్నారు.



మాజీ సీఎం వైఎస్ఆర్ 15వ వర్థంతి

నవతెలంగాణ-భువనగిరి

ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో స్థానిక విద్యానగర్ డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి



భువనగిరిలో...

ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి పూలమాలలేసి నివాళులర్పించారు..రాష్ట్ర సేవాదళ్ జనరల్ సెక్రెటరీ పిట్టల బాలరాజ్ అధ్యక్షతన ఈ కార్యక్రమంలో టీపీసీసీ జనరల్ సెక్రెటరీ పోతన ప్రమోద్‌కుమార్, మున్సిపల్ చైర్మెన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, టీపీసీసీ డెలిగేట్ తంగళ్లపల్లి రవికుమార్ ,మున్సిపల్ మాజీ చైర్మెన్ బర్రె జహంగీర్, టౌన్ ప్రెసిడెంట్ కూర వెంకటేష్, మాజీ కౌన్సిలర్ భాషబోయిన రాజేష్, స్థానిక కౌన్సిలర్ కోళ్ల భవానిగంగాధర్, యాదాద్రి జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు సామలరవీందర్, షేక్‌వాజీద్ జిల్లా మహిళా అధ్యక్షురాలు సప్పిడి శిరీష, ఉమారాణి, టౌన్ సేవాదళ్ ఇన్‌చార్జి సోమ రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

మోత్కూర్: మున్సిపల్‌కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవిత లక్ష్మీనరసింహారెడ్డి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు పైళ్ల సోమిరెడ్డి,అవిశెట్టి ఆవిలిమల్లు,మున్సిపల్ వైస్‌చైర్మెన్ బొల్లేపల్లి వెంకటయ్య పాల్గొన్నారు.

రామన్నపేట: రామన్నపేట పట్టణ, కొమ్మాయిగూడెం కాంగ్రెస్‌శాఖల ఆధ్వర్యంలో, మండలకేంద్రంలో వైఎస్.రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు జింకల ప్రభాకర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్, కొమ్మాయిగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు మారయ్య, కాంగ్రెస్ నాయకులు మొహమ్మద్ అక్రం, జేల్లా వెంకటేశం, మహమ్మద్ నాసర్, గురజాల అంజిరెడ్డి, కొత్తపల్లి అబ్రహం కుమార్, బొడ్డు శంకరయ్య, రామిణి రమేష్, కోట సుధాకర్, గోపగొని శ్రీను, బలగొని గణేష్, వీరమల్ల రామ లక్ష్మణ్, ఎండి మహబూబ్ అలీ, ఎండి రిజ్వాన్, గొలుసుల ప్రసాద్, లెంకల ప్రవీణ్ పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ ఉద్యోగుల నిరసన 13వ రోజుకు జరిగిన సందర్భంగా మండల కేంద్రంలో ఆరోగ్యశ్రీ ఉద్యోగులు బోజన విరామ సమయంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి నివాళులర్పించి, అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. వైయస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే పేదలకు ఉచిత వైద్యం అందించాలన్న లక్ష్యంతో రాజీవ్ గాంధీ ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టి ఉద్యోగుల నియమించారని ఆరోగ్యశ్రీ ఉద్యోగులు మంద చంద్రయ్య, జాల సత్యనారాయణ తెలిపారు. .ఈ కార్యక్రమంలో ఆరోగ్యశ్రీ ఉద్యోగులు సలా బద్రి,మహేందర్, సిబ్బంది పాల్గొన్నారు.



రామన్నపేటలో..

చౌటుప్పల్: చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని రాజీవ్ స్మారక భవనంలో సోమవారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్.రాజశేఖర్‌రెడ్డి 15వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి మాజీ జెడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, కాంగ్రెస్ మునుగోడు నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త పబ్బు రాజుగౌడ్‌లు పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో బ్లాక్, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, బోయ దేవేందర్, మాజీ వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య, నాయకులు మొగుదాల రమేశ్‌గౌడ్, ఎమ్ఎ.ఖయ్యుమ్, చింతల సాయిలు, ఎమ్‌డి.హన్నాబాయి, నల్ల నర్సింహా, ఢిల్లీ చంద్రకళ, కామిశెట్టి భాస్కర్, రాచకొండ భార్గవ్, బద్రి లింగయ్య, చెరుకు లింగస్వామిగౌడ్, ఊదరి యాదయ్య, మాదాని గోపాల్, చరణ్ పాల్గొన్నారు.



చౌటుప్పల్‌లో..

అంబేద్కర్ డిగ్రీ ప్రవేశాల గడువు సెప్టెంబర్ 30 వరకు పొడిగింపు

నవతెలంగాణ-భువనగిరి

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వ విద్యాలయం (బీఆర్ఎఓయూ) డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాలకు గడువును సెప్టెంబర్ 30 వరకు పొడిగించినట్లు భువనగిరి శ్రీ లక్ష్మీనర్సింహా డిగ్రీ కళాశాల లెర్నింగ్ సపోర్ట్ సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్ గంజి రమేష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బీఏ, బీకాం, బీఎస్సీలో ప్రవేశానికి ఇంటర్ చదివిన విద్యార్థులు, పదో తరగతి తర్వాత రెండేండ్ల వొకేషనల్ కోర్సులు చేసిన వారు, ఇంటర్ సర్టిఫికెట్ లేదా సమాన స్థాయి కలిగిన నేషనల్ ఓపెన్‌స్కూల్ సొసైటీ విద్యార్హత కలిగిన వారు అర్హులేనని తెలిపారు. రెండు సంవత్సరాలు ఐటీఐ చేసిన వారు అర్హులేనని తెలిపారు. విద్యార్హతలు, ఫీజుల వివరాలు వెబ్‌సైట్‌లో పొందుపర్చామని తెలిపారు.డిగ్రీ ద్వితీయ, తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు సెప్టెంబర్ 30 లోపు ట్యూషన్ ఫీజును ఆన్‌లైన్‌లో చెల్లించాలని కోరారు. పూర్తి సమాచారం కోసం సెల్ 9000590545 నంబర్ ను సంప్రదించాలన్నారు.

ఆనంతారం పల్లె దవాఖాన తనిఖీ

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

భువనగిరి జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శిల్పిని మండలంలోని పల్లె దవాఖాన



అనంతారంను సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు.పల్లె దవఖానలో 14 రకాల డయాగ్నస్టిక్ వైద్య సేవలపై ఆరా తీశారు .తదుపరి రోగులనుతో మాట్లాడి వారికి లభ్యమవుతున్న వైద్య సేవలపట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక పల్లె దవాఖాన డాక్టర్ కొండ మురళీమోహన్, సురేష్‌కుమార్, వసుధ,రమాదేవి పాల్గొన్నారు. మహాత్మా జ్యోతి పూలే రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించి అక్కడ విద్యార్థుల అందుతున్న వైద్య సేవలను అక్కడ ఉన్న వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.తదుపరి పాఠశాల వంటగది బోధనశాల తనిఖీ చేశారు.హాస్టల్ వార్డెన్‌తో మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు.ఎప్పటికప్పుడు నెలకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ జ్ఞానేశ్వర్, హెల్త్ ఎడ్యుకేషన్ శ్రీనివాస్‌రెడ్డి, డీపీఎంఓ నాయక్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వీరేశానికి,దళిత సమాజానికి క్షమాపణ చెప్పాలి

నవతెలంగాణ-భువనగిరిఅర్బన్

నకిరేకల్ నియోజకవర్గ దళిత ఎమ్మెల్యే వేముల వీరేశమును అవమానపరిచిన పోలీసు ఉన్నతాధికారులు ఎమ్మెల్యే వీరేశానికి దళిత సమాజానికి క్షమాపణ చెప్పాలని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి సందెల రాజేష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో భువనగిరి పార్లమెంట్‌నియోజకవర్గం నీటిపారుదల శాఖ పనులపై సమీక్షా సమావేశం కోసం విచ్చేసిన రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిలను ఆహ్వానించడం కోసం ప్రజాప్రతినిధులతో పాటు హెలిప్యాడ్ దగ్గరికి ఎమ్మెల్యే వేములవీరేశం వెళ్తుండగా ఆయన్ను వెళ్లనివ్వకుండా అవమానించి ప్రోటోకాల్ విస్మరించిన పోలీస్ అధికారులు ఎమ్మెల్యే వీరేశంకు, దళిత సమాజానికి క్షమాపణ చెప్పాలనిన్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడిన పోలీస్ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

బీసీ కులగణన చేపట్టి బీసీ రిజర్వేషన్ పెంచాలని వినతి

నవతెలంగాణ-రాజపేట

బీసీ కులగణన చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని కోరుతూ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ గంగాధర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ మాట్లాడారు.దేశంలో కుక్కలకు, నక్కలకు, పశుపక్షాదులకు లెక్కలు ఉన్నాయి కానీ ఈ దేశ జనాభాలో 50 శాతం పైగా ఉన్న బీసీలకు లెక్కలు లేకపోవడం వలన సమస్త రంగాల్లో తీవ్రమైన అన్యాయం జరుగుతుందన్నారు.వినతిపత్రం అందజేసిన వారిలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కొత్త నరసింహస్వామి, జిల్లా నేతలు సాయినినరేందర్, బొజ్జ సాంబేష్, అశోక్‌చారి, సత్తమ్మ తదితరులు ఉన్నారు.

స్వయం సహాయక సంఘాలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

నవతెలంగాణ-గుండాల

మహిళా స్వయం సహాయక సంఘాలకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మద్దెపురం రాజు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.సోమవారం నూనెగూడెం గ్రామంలోని అరుణోదయ స్వయం సహాయక సంఘం ఆధ్వర్యంలో ఏపీఎం అంజయ్యకు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ తాండ్ర భాస్కర్,వీబీకే బండి శివరాణి,మహిళా సంఘాల నాయకులు మద్దెపురం రేణుక, అండెం నర్సమ్మ, అనసూర్య, లక్ష్మి,ఎల్లమ్మ, రాములమ్మ, పుష్పమ్మ తదితరులు పాల్గొన్నారు.

అధిక వర్షాలు కారణంగా పంటల పరిశీలన

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్



యాదగిరిగుట్ట మండలం దాతరపల్లి సోమవారం జిల్లా జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ గ్రామంలో పంటలను పరిశీలించారు. అలాగే రైతులకు అధిక వానలు కురుస్తున్న కారణంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలిపారు. అలాగే మండలంలో జరుగుతున్న రేషన్ కార్డ్ లేక రుణమాఫీ కానీ రైతుల కుటుంబ సభ్యుల నిర్ధారణ ప్రక్రియను పరిశీలించారు.ఈ పర్యటనలో ఏ ఓ సుధారాణి, ఏఈఓ విరన్‌కుమార్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-వలిగొండరూరల్

మండలంలోని మొగిలిపాకకు చెందిన జడిగే కిష్టయ్య అనారోగ్యంతో సోమవారం మృతి చెందడంతో అదే గ్రామానికి చెందిన బీఆర్ఎస్ జిల్లా నాయకులు ముద్దసాని కిరణ్‌రెడ్డి పాల్గొని మృతదేహానికి పులమాలలేసి కుటుంబసభ్యులను పరామర్శించారు.రూ.20వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో భిక్షపతి, భిక్షపతి,శంకరయ్య, నర్సింహ, డైమండ్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మత్తడి దూకుతున్న చెరువులు

నవతెలంగాణ-బొమ్మలరామరం



ఒండు,మూడు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు బొమ్మలరామారం మండల వ్యాప్తంగా ఉన్న చెరువులు, కుంటలు నిండు కుండలాతయారయ్యాయి.ఈ మేరకు మండలంలో హాజీపూర్-మాచన్ పల్లి గ్రామాలతో పాటు మునీరాబాద్‌బిబండకాడిపల్లి గ్రామాల వద్ద షామీర్ పేట వాగు ఉధృతంగా ప్రవహిస్తుంది.నీరు అధికంగా చేరి మత్తడి దూకుతుంది.దీంతో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు వర్షాల పట్ల వారి సంతోషం వ్యక్తం చేస్తున్నారు.రాకపోకలు నిలిచిపోయాయి.అధిక వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మత్స్యకారులు ఎవరు చేపల వేటకు వెళ్లవద్దని మండల ప్రజలకు పోలీసులు సూచించారు.

శ్రావణమాసం పూజలు

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో సోమవారం శ్రావణమాసం పూజలను ఘనంగా నిర్వహించారు. మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, సహస్ర లింగార్చన తదితర కార్యక్రమాలను వేదపండితులతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు-సంధ్య దంపతులు, వైస్‌చైర్మెన్ బత్తుల శ్రీశైలంగౌడ్-లత దంపతులు ప్రత్యేకపూజలు చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్.వెంకటేశ్వర్‌నాయక్, దేవాలయ మాజీ చైర్మెన్ బొబ్బిళ్ల మురళి, కామిశెట్టి చంద్రశేఖర్‌గుప్త, గుర్రం వెంకటేశం, పోలోజు శ్రీలత, తూర్పాటి నర్సింహా, మంచికంటి భాస్కర్‌గుప్త, మొగుదాల రమేశ్‌గౌడ్, తాడూరి వెంకటేశం, ఎంఎస్.గౌడ్, భరత్‌గౌడ్, ఎరుకల శ్రీకాంత్‌గౌడ్ పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కు అందజేత

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని లింగోజిగూడెం గ్రామంలోని దాచేపల్లి వెంకటరమణకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి 28వేల రూపాయల చెక్కును 3వ వార్డు కౌన్సిలర్ బండమీది మల్లేశ్ సోమవారం అందజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగోని లింగస్వామియాదవ్, కల్లెందయాకర్‌రెడ్డి, బండమీది వెంకటేశ్, ఎల్లయ్య, మాందోరి సురేశ్, బాతరాజు యాదయ్య ఎర్రగోని నవీన్‌యాదవ్ పాల్గొన్నారు.

పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-చిట్యాల



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ కనకదుర్గమ్మ ఆలయం ఆయన అభిమానులు ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం కేక్ కట్ చేయడం జరిగింది ఈ కార్యక్రమం లోజిట్ట రమేష్, జీట్ట శేఖర్, బొప్పని లవకుమార్, కొర్రుపాలు స్వామి, ప్రసాద్, దేశాగోని సాయి కుమార్, రవి,ఉషిరం, నాగర్జున,ప్రవీణ్, రాపోల్ గణేష్,శేఖర్,మహేష్, విరమల్ల అరుణ్, ఖదీర్, శ్రీశైలం, జంపాల గణేష్ ,తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ- చండూరు



ఘట్టుప్పల మండల కేంద్రానికి చెందిన నిరుపేద చేనేత కార్మికురాలు చిలుకూరి పుల్లమ్మ అనారోగ్యంతో మరణించడంతో విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ నాయకులు కర్నాటి విద్యాసాగర్ రూ.10.000 లు మాజీ జడ్పీటీసీ కర్నాటి వెంకటేశం రూ.10.000 లు,మాజీ ఎంపీపీ అవ్వారి గీత శ్రీనివాస్ రూ.5000 లు చేరుపల్లి భాస్కర్ రూ.5000, పద్మశాలి సంఘం రూ.7500, యువజన సంఘం రూ.5000, వారి కుటుంబానికి స్థానిక నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో, పద్మశాలి నాయకులు మాజీ సర్పంచ్ నామని జగన్నాథం, యువజన సంఘం అధ్యక్షుడు పున్న కిషోర్, , కర్నాటి గణేష్, కర్నాటి వెంకటేశంచిలుకూరి ఆంజయ్య ,మాదాగని వెంకటేష్ ఆంజనేయులు చేరుపల్లి రమేశ్ పులిపాటి వెంకటేశం, మదగాని సందీప్, పెదగని రాములు, తదితరులు పాల్గొన్నారు.

హైడ్రాతరహాలో చెరువుల పునరుద్ధరణకు చర్యలు చేపడతాం

- నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి

నవతెలంగాణ-కోదాడరూరల్



హైడ్రా తరహాలో చెరువులను పునరుద్ధరణకు చర్యలు చేపడతాం అని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని నల్లబండగూడెం అంతర్రాష్ట్ర చెక్‌పోస్ట్ వద్ద గల పాలేరు వాగును పరిశీలించారు. గరికపాడు వద్ద తెగిన జాతీయ రహదారిని పరిశీలించి అధికారులతో మాట్లాడారు. చెరువులు, కుంటలు ఆక్రమణల ద్వారా పెద్దమూల్యం చెల్లిస్తున్నామన్నారు.ఈ వరదలు ఆక్రమణల వల్లనే ఈ విధంగా జరిగిందని నాకు రిపోర్ట్ ఉందన్నారు.దీనిని ఏ విధంగా అధిగమించాలనే విషయంపై ఆలోచన చేస్తామన్నారు.పంట నష్టపోయిన వారికి ఇండ్లలోకి నీరు వచ్చిన వారికి ప్రభుత్వం నష్టపరిహారం అందిస్తుంది అన్నారు. చనిపోయిన వారి కుటుంబాలను ఆదుకుంటామన్నారు.ఇరు రాష్ట్రాల అధికారులతో మాట్లాడి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూస్తామని పేర్కొన్నారు. అకాల వర్షాలు కారణంగా రాష్ట్రం అతలాకుతులం కావడం దురదృష్టకరమని ఆందోళన వ్యక్తం చేశారు. వాహనదారులు తమ ప్రయాణాలను నిలుపుకోవాలని సూచించారు. బిడ్జి కూలింది ఆంధ్రా సైడ్ అయినా రెండు రాష్ట్రాలకు రాకపోకలు నిలిచిపోయాయన్నారు.ఈ దారి గుండా వెళ్లేవారు మిర్యాలగూడ పిడుగురాళ్ల రహదారి గుండా ఆంధ్రాకు వెళ్లాలని సూచించారు. హైదరాబాద్ సూర్యాపేట కోదాడ జాతీయ రహదారిని తాత్కాలికంగా మూసివేస్తున్నట్లు తెలిపారు.అకాల వర్షానికి రాష్ట్రం మొత్తం మీద హైడ్రా తెర మీదకు వచ్చింది దానిని చట్టం చేయబోతున్నారా ? అన్న ప్రశ్నకు ఆక్రెడి చెరువులు ,కుంటలు ఆక్రమిస్తే చర్యలు తీసుకోమని చట్టాలు ఉన్నాయని,వాటిని ఉల్లంఘిస్తున్నారని,ఇ అవి ఉల్లంఘించడం మంచిది కాదని ప్రస్తుత పరిస్థితిలో అర్థమవుతుందన్నారు. సూర్యాపేట జిల్లా వరదల విషయంపై సూర్యాపేటలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి చర్చిస్తానని తెలిపారు.



వర్షాలకు నీటమునిగి,మేటలు వేసిన పంట భూములకు రూ.20వేల నష్టపరిహారం అందించాలి

నవతెలంగాణ-మఠంపల్లి

రెండురోజులుగా కురిసిన వర్షాలకు చెరువుల కట్టలుతెగి వందలాది ఎకరాల వరి పంటలు నీటమునిగి మేటవేసిన పొలాలకు ఎకరానికి రూ.20వేల నష్టపరిహారం అందించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.సోమవారం మఠంపల్లి మండలంలో నీట మునిగి ,మేటవేసిన పంట పొలాలను తెలంగాణ రైతు సంఘం,సీపీఐ(ఎం) నాయకులు పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని చౌటపల్లి, మఠంపల్లి, బక్కమంతలగూడెం చెరువు కట్టలు తెగి వందలాది ఎకరాల పంట భూములు నీట మునిగాయన్నారు.వేములూరు ప్రాజెక్టు పొంగి పొర్లి యాతవాకిళ్ళ, వరదాపురం, మంచ్య తండా, చెన్నాయపాలెం, పెదవీడు తదితర గ్రామాల పరిధిలో పంటలు నీట మునిగాయన్నారు.అధికారుల ప్రాథమిక అంచనా ప్రకారం వెయ్యి ఎకరాలు అంటున్నారని, ఇంకా అనేక వందల ఎకరాలు నీటమునిగాయని పేర్కొన్నారు. ఎకరానికి 30 వేల పెట్టుబడులు పెట్టి పంటలు వేశారన్నారు. నాపరాళ్ళతో,గులకరాళ్ళతో మేటవేసిన పంట పొలాలు బాగు చేసుకోవాలంటే ఎకరానికి రూ.50వేల పైన ఖర్చవుతుదన్నారు.వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి నష్టపోయిన రైతాంగాన్ని గుర్తించాలన్నారు. నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. తెగిన చెరువు కట్టలను, రహదారులను వెంటనే మరమ్మతులు చేయాలని డిమాండ్ చేశారు.ఆయన వెంట జిల్లాకమిటీ సభ్యులు భూక్యా పాండునాయక్, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు మాలోత్ బాలునాయక్,రైతుసంఘం నాయకులు శాఘంరెడ్డి,జగన్మోహన్‌రెడ్డి,పాడిశెట్టి రాము తదితరులు ఉన్నారు.

అక్రమ ఫౌతిని రద్దు చేయాలని కలెక్టరేట్ ఎదుట ధర్నా



నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

మోటకొండూరు మండల కేంద్రంలో సికిందర్‌నగర్‌లో అక్రమ పౌతుని రద్దు చేయాలని, అవినీతి అధికారులను శిక్షించాలని, ప్రభుత్వం కేటాయించిన ఇండ్ల స్థలాల భూమిని కాపాడాలని కోరుతూ సోమవారం యాదాద్రి కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ సికిందర్‌నగర్‌లోని భూమి సర్వే నెంబర్ 533బీలో షేక్ ఖాశీం భర్త గఫర్ పేరు మీద గల భూమిని తప్పుడు మరణ ధ్రువపత్రంతో స్థానికేతరులు చేసిన తప్పుడు పంచనామాను, 4 ఎకరాల భూమి తప్పుడు ఫౌతిని రద్దు చేయాలని కోరారు. మండల్ అధికారులచే గాక పైఅధికారులచే తప్పుడు ఫౌతిపై గ్రామంలో విచారణ చేయాలని కోరారు. మోటకొండూరు రెవెన్యూ పరిధిలోని సికిందర్‌నగర్ గ్రామంలో సర్వేనెంబర్ 533 బీ 8 ఎకరాలు 28 గంటల భూమిని 1987లో నలుగురు రైతుల నుంచి ప్రభుత్వం కొనుగోలు చేసి గ్రామస్తులకు ఇండ్లస్థలాలకు కేటాయించిందన్నారు.ఈ భూమిలో కమ్యూనిటీ హాల, ప్రకృతివనం ఏర్పాటు కోసం ఎమ్మెల్యేచే గ్రామపంచాయతీ నిర్మాణానికి శంకుస్థాపన చేసినట్లు గుర్తుచేశారు. తప్పుడు ఫౌతిపై జిల్లా అధికారులచే విచారణ జరిపించాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పెద్దకోట్ల చిన్నయ్య, కొంతం మోహన్‌రెడ్డి, పసల చిన్నయ్య, చిన్నబత్తిని బాలస్వామి, పంతులు బాల, పెద్దకోట్ల గోరింట, ఆరోగ్యమ్మ,పోలిశెట్టి నిర్మల, రాజ్యస్‌లు పాల్గొన్నారు.



కోదాడ కోర్టును పరిశీలించిన జిల్లా జడ్జి గోవర్ధన్ రెడ్డి

కోదాడటౌన్:రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో కోర్టు లోపలికి వరద నీరు చేరడంతో పలు కేసులకు సంబంధించిన ఫైల్స్ తడిసి ముద్దయ్యాయి. కాగా సోమవారం సూర్యాపేట జిల్లా జడ్జి గోవర్ధన్‌రెడ్డిసబ్ జడ్జి శ్యాంకుమార్‌తో కలిసి కోర్టును సందర్శించి తడిసిన ఫైల్స్‌ను పరిశీలించారు. భారీ వర్షాల నేపథ్యంలో కోర్టు భవనంలోకి వరద నీరు చేరకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కోర్టు సిబ్బందికి సూచించారు.కోదాడ కోర్టులో నెలకొన్న పరిస్థితులను హైకోర్టు వారి దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి శ్యాంసుందర్, అడిషనల్ జూనియర్ జడ్జి భవ్య ,బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గట్ల నరసింహారావు, శరత్‌బాబు, ఉయ్యాల నరసయ్య, మంద వెంకటేశ్వర్లు, నవీన్‌కుమార్, కోదూరు వెంకటేశ్వర్లు,అబ్దుల్ రహీం,పాషా, కరీముల్లా, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మండలంలో అతి భారీ వర్షాలు

- ఎస్సీ కాలనీలోకి చేరిన నీరు,పాక్షిక్షంగా దెబ్బతిన్న ఇండ్లు
- నర్సింహాపురంలో గేదె మృతి

నవతెలంగాణ-మునగాల



బంగాళాఖాతంలో ఏర్పడిన అ ల్పపీడనం కారణం గా మండలంలో భారీ నుంచి అతి భారీ వర్షా లు కురిశాయి. చెరువులు కుంట లు నిండాయి. జోరుగా వాగులు పారాయి .వర్షాలు గ్రామాలను ముం చెత్తాయి.డ్రయినేజీ సక్రమంగా లేకపోవడంతో వీధుల్లో వరద నీరు పోటెత్తింది.మునగాల ఎస్సీ కాలనీలో భారీ ఈదురుగాలులకు ఇళ్ళ రేకులు లేచిపోయాయి. కరెంటు స్తంభాలు కూలి పోయాయి.ఆ రాత్రి మొత్తం కాలనీల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఆకు పాముల ఎస్సీ కాలనీలోకి నీరు చేరింది.కొన్ని ఇళ్ళు పాక్షికంగా దెబ్బతిన్నాయి.ముకుందాపురంలో ఎస్సీ కాలనీలో45 ఇండ్లలోకి నీరు చేరడంతో రాత్రంతా నిద్ర లేకుండా జాగారం చేశారు.వరద నీటికి అడ్డుగా వున్న చర్చి గోడను పగలకొట్టడంతో బాధితులు ఊపిరి పీల్చుకున్నారు.వేలాదిఎకరాల్లో పంటలు నీట మునిగా యి.చెర్వులు వాగులు కింద సాగు చేసిన వరి పంటల్లో ఇసుక మేటలు పేరుకుపోయాయి.వరద తాకిడికి నర్సింహాపురం గ్రామంలో 8నెలల చూడి గెదె మృతి చెందింది.గేదె విలువ సుమారు రూ.80 వేల వరకు వుంటుందని రైతు తెలిపారు.చనిపోయిన గేదెను తహసీల్దార్ వలిగొండ ఆంజనేయులు రెవెన్యూ అధికారి రామారావు పరిశీలించారు.మండలంలోని వివిధ గ్రామాల్లో వున్న పాత ఇండ్లు, ప్రహరీలు పాక్షికంగా దెబ్బతిన్నాయి.మునగాల నుండి గణపవరం వున్న ఆ ర్ అండ్‌బీ రోడ్డు పూర్తిగా దెబ్బతిన్నది.ప్రజల రాకపోకలకు తిప్పలు పడుతున్నారు.మండలంలో ఆదివారం ఉదయం నుంచి సోమవారం ఉదయం వరకు18.4.మీ.మీ వర్షపాతం నమోదైనట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు.



చేనేత కార్మికులకు రూ.90 కోట్ల త్రిఫ్టు ఫండ్ బకాయిల విడుదల చేసినందుకు కృతజ్ఞతలు

నవతెలంగాణ-మోత్కూర్

చేనేత పవర్‌లూమ్ కార్మికుల త్రిఫ్ట్ ఫండ్ బకాయిలు విడుదల చేసినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్‌రెడ్డి, చేనేత శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావుకు తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాసికంటి లక్ష్మీనరసయ్య సోమవారం ధన్యవాదాలు తెలిపారు.త్రిఫ్టు ఫండ్‌ను యథావిధిగా కొనసాగించాలని, నూలుపై సబ్సిడీ గతంలో కొంతకాలం కొనసాగించినా అందరికీ అందలేదని ప్రతి జియో టాగ్ ఉన్న చేనేత కార్మికుడికి 2000 అనుబంధ కార్మికులకు 500 రెండు నెలలు వేశారన్నారు. దాని స్థానంలోప్రతి చేనేత కార్మికుడికి 4000 రూపాయలు, అనుబంధ కార్మికులకు వెయ్యి రూపాయల చొప్పున ప్రభుత్వం అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జల్ది రాములు మండల కార్మిక సంఘం అధ్యక్షులు వంగరి రాములు ప్రధాన కార్యదర్శి పోచం కన్నయ్య ఉపాధ్యక్షులు పసునూరి యాదయ్య చేనేత సహకార సంఘం మేనేజర్ వేముల నరసయ్య చుంచు లక్ష్మయ్య వంగరి యాదగిరి, పసునూరి రమేష్ పోచం రాజు వేముల దశరథ ఏలూరి మచ్చగిరి రేగోటి శ్రీనివాస్ తాటి లక్ష్మణ్ గుర్రం అంబదాస్ జల్ది సోమయ్య తవిటి హరినాథ్ పోచం నరయ్య రాచర్ల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శులు అందుబాటులో ఉండాలి



నవతెలంగాణ-పెద్దవూర

పంచాయతీ కార్యదర్శులు అందరూ అందుబాటులో ఉండాలని మండల ప్రత్యేక అధికారి రాజ్ కుమార్ అన్నారు. సోమవారం భారీ వర్షాల కారణంగా తీదుకోవలసిన చర్యలపై మండల స్థాయి అధికారుల సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. భారీ వర్షాలు పడుతున్న నేపథ్యంలో మండల ప్రజలు అందరూ కూడా ఇండ్లలోనే ఉండాలని అత్యవసరమైతే తప్ప ఇండ్ల నుంచి బయటకు కోరారు. కరెంటు స్తంభాల కి దూరంగా ఉండాలని తెలిపారు. శిథిలవస్థకు చేరిన ఇండ్లలో ఎవరైనా నివాసం ఉంటే వారిని వెంటనే పునరవస్థ కేంద్రాలకు,తరలించాలని తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు,మండల రెవెన్యూ అధికారులు అన్నివేళలో అందుబాటులో ఉంటారని ఎక్కడైనా లోతట్టు ప్రాంతాలలో రోడ్లు కొట్టుకపోతే , చెరువులు నిండితే, నివాసపు ఇల్లు కూలిపోతే వెంటనే రెవేన్యూ శాఖ కి సమాచారం ఇవ్వాలని ఆయన తెలిపారు.గ్రామాల్లో శుద్ధికరించిన తాగునీళ్ల సప్లై జరగాలఅన్నారు. ముఖ్యంగా సీజనల్ వ్యాధులు రాకుండా దోమల నివారణకు పంచాయతీలలో బ్లీచింగ్ చల్లాలని, కోరారు. మురికి వాడలను ఎప్పటికి కప్పుడు పునరుద్దరణ చేయాలని అన్నారు. లోతట్టు ప్రాంతాల్లో నిర్లక్ష్యం చేయకుండా చర్యలు చెప్పట్టాలని అన్నారు. అనంతరం మండల కేంద్రం లోని ప్రాదమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి ఆసుపత్రి వర్షాలకు కురుస్తుందని గోడలకు విద్యుత్ షాట్ సర్క్యూట్ వస్తుందని ఈ విషయం వున్నాతాది కారులకు తెలిపి తగు చర్యలు తీసుకుంటామని అన్నారు. వైద్య సిబ్బంది అన్ని సమయాలల్లో అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఉమాదేవి, తహసీల్దార్ సరోజ పావని, డీఈఈ నార్సిహ్మా రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

రూ.3 లక్షల ఎల్‌ఓసీ మంజూరు



నవతెలంగాణ-మునుగోడు

కొరటికల్ గ్రామానికి చెందిన జోలం యాలాద్రి నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న విషయాన్ని ఆ గ్రామానికి చెందిన కాంగ్రెస్ మండల నాయకులు మందుల బీరప్ప మునుగోడు నియోజకవర్గం శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాడు. వెంటనే ఎమ్మెల్యే స్పందించడంతో మెరుగైన వైద్యం చేయించుకునేందుకు ప్రభుత్వం నుండి 3 లక్షల ఎల్‌ఓసి మంజూరు కావడంతో సోమవారం కాంగ్రెస్ మండల నాయకులు మందుల బీరప్ప బాధితుడు ఇంటికి వెళ్లి మంజూరైన ఎల్‌ఓసిని అందజేశారు. ఈ సందర్భంగా బీరప్ప మాట్లాడుతూ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆపదలో ఉన్న కుటుంబాలకు తమ సొంత సహాయమే కాకుండా ప్రభుత్వ నుండి వచ్చే ప్రతి పథకాన్ని అర్హులైన లబ్ధిదారులకు అందించాలనేదే రాజగోపాల్ రెడ్డి లక్ష్యమని అన్నారు. మంత్రివర్గ విస్తీర్ణంలో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి రావడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో కొరటికల్ గ్రామ శాఖ అధ్యక్షులు దండు లింగస్వామి , ఆరకంటి పాపయ్య ,మందుల స్వామి ,బొడ్డుపల్లి వెంకన్న , మురారి శెట్టి యాదయ్య ,మందుల అంజయ్య , మందుల నరసింహ , చిలక రాజు నరసింహ , అయిత రాజు పెద్దలు , అయితే గోని సైదులు, ఎల్లంకి రమేష్ , ఓర్సు వెంకన్న , బొడ్డుపల్లి నరసింహ , బొల్లం యాదగిరి , పాలంచి సైదులు , భీమనపల్లి చంద్రయ్య గారు, వల్లూరి యాదయ్య , సిపిఐ నాయకులు మునుగోటి దయాకర్ , మందుల పాండు పాల్గొన్నారు.

క్రైస్తవులందరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్



మిర్యాలగూడ నియోజకవర్గ క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు సోమవారం విజయ గార్డెన్లో నిర్వహించిన క్రైస్తవ ఆత్మీయ సమ్మేళనంలో చీఫ్ గెస్ట్ గా పాల్గొని ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న క్రైస్తవులందరికీ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందే విధంగా చర్యలు చేపడతామని తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ కె.దీపక్ జాన్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రైస్తవ సమాజం కోసం వారిని అన్ని రంగాలలో అభివృద్ధి చేయటం కోసం అనేక సంక్షేమ పథకాలను రూపొందించింది అన్నారు. అందులో ముఖ్యంగా క్రైస్తవ యువతీ యువకులకు యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ వారు నిర్వహించే ఐఏఎస్ ఐపీఎస్ ఎగ్జామ్స్ కోసం,'అదేవిధంగా రాష్ట్రం ప్రభుత్వం వారు నిర్వహించే గ్రూప్ వన్ పరీక్ష కోసం అర్హత కలిగిన యువతీ యువకులకు ఉచిత కోచింగ్ అందిస్తుందన్నారు. గ్రాడ్యుయేట్ పూర్తి చేసిన అనంతరం విదేశాలలో పీజీని అభ్యసించే క్రైస్తవ విద్యార్థిని విద్యార్థులకు 20 లక్షల రూపాయల ఉచిత ఆర్థిక సహాయము అందిస్తుందన్నారు. మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలోని క్రైస్తవులందరూ సమస్యలు తెలియజేసినప్పుడు అన్ని సమస్యల పరిష్కారానికి నా వంతుగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య ప్రసంగికులుగా అంతర్జాతీయ ప్రసంగీకులు కాటమరాజు వినేదీపు, నియోజకవర్గ క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ముండ్లగిరి కాంతయ్య, చిలక విద్యాసాగర్, కమిటీ సభ్యులు కేఎస్ విక్టర్, దైద సల్మాన్ రాజ్, పుట్టల ఎలీషా, హెర్నీ మొజస్, చార్లెస్, బెంజిమెన్, తదితరులు పాల్గొన్నారు.

శౌర యాత్రను విజయవంతం చేయండి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



సెప్టెంబర్ 3 నుండి 17 వరకు జరిగే శౌరయాత్ర విజయవంతం చేయాలని సిపిఐ(ఎం) మండల కార్యదర్శి చెరుకు పెద్దులు, ప్రజానాట్య మండల జిల్లా కార్యదర్శి కుమ్మరి శంకర్ కోరారు. నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలో సోమవారం శౌరయాత్ర కరపత్రిక ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీర తెలంగాణ, సాయుధ రైతాంగ పోరాటాన్ని పురస్కరించుకొని ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా వీర తెలంగాణ, సాయుధ రైతాంగ పోరాటంలో పాల్గొని అమరులైన అమరవీరులను స్మరించుకుంటూ ఆ పోరాట వరసత్వాన్ని కొనసాగిస్తూ వీర తెలంగాణ అమరులను స్మరించుకునేందుకు, ఉద్యమ పల్లెల్ని, యోధుల సమాధుల్ని సందర్శించుకుంటూ ఆటపాటల తో వారి ఆశయాల్ని నెమరేసుకుని, రేపటి దిశగా నడిచేందుకు శౌర యాత్ర సిద్ధమైందని అన్నారు. ఈ యాత్ర సెప్టెంబర్ 3న చిట్యాల మండలం గుండ్రంపల్లిలో ప్రారంభమవుతుందన్నారు. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరారు ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కల్లూరి యాదగిరి మండల కమిటీ సభ్యులు దండు రవి, బొల్లెద్దు సైదులు, దండు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వాస్పత్రిని తనిఖీచేసిన డీఎంహెచ్ఓ

నవతెలంగాణ-మర్రిగూడ



మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని సోమవారం జిల్లా డీఎహెచ్వో పుట్ల శ్రీనివాస్ ఆకస్మిక తనిఖీ చేశారు.ఇందులో భాగంగా రోగులతో మాట్లాడి వాళ్ళకు అందుతున్న వైద్య సదుపాయాలపై ఆరాతీశారు. అనంతరం వైద్య సిబ్బందితో సమావేశం నిర్వహించి సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు.ప్రజలకు అందుబాటులో ఉండాలని, ప్రజల ఆరోగ్యం పట్ల అశ్రద్ధ వహించరాదని సిబ్బందికి సూచించారు.ఆసుపత్రి అంబులెన్స్ ను తానే స్వయంగా నడిపి అంబులెన్స్ పనితీరును పరీక్షించారు. రోగులకు అందుతున్న సేవల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో దేవరకొండ డిప్యూటీ డిఎంహెచ్వో డా కేస రవి,డా దీపక్,డా శంకర్,డా సుమన్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

భారీ వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- మండల స్పెషల్ ఆఫీసర్ బి.వేణుగోపాల్

నవతెలంగాణ-మర్రిగూడ



భారీ వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని మండల స్పెషల్ ఆఫీసర్ బి.వేణుగోపాల్ అధికారులకు సూచించారు.సోమవారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం లోని సమావేశ మందిరంలో ఆయన మాట్లాడారు. మండలంలోని పలు శాఖల అధికారులు గ్రామాలలో అందుబాటులో ఉండాలని తెలియజేశారు. శిథిలావస్థకు చేరిన ఇండ్లను గుర్తించి ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని, శిథిలావస్థకు చేరిన ఇండ్లు ఉంటే సంబంధిత సమాచారాన్ని తాసిల్దార్ కు తెలియజేయాలన్నారు.సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలన్నారు.కరెంటు స్తంభాలు,ట్రాన్స్ ఫార్మర్లు, విద్యుత్ వైర్ల పట్ల జాగ్రత్తగా ఉండాలని, చెరువులు, కుంటలు, వాగుల, వద్దకు వెళ్లవద్దని ప్రజలకు తెలియజేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ భక్త శ్రీనివాసులు,ఎంపీడీవో మున్నయ్య,సూపరిటెండెంట్ సయ్యద్ యాకుబ్, ఎంపీ ఓ రవికుమార్,పంచాయతీ కార్యదర్శులు,ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా కాంగ్రెస్

నవతెలంగాణ-నిడమానూరు

ప్రతీ ఒక్కరికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని పార్టీ మండల అధ్యక్షుడు అంకతి సత్యం అన్నారు. సోమవారం మండల కేంద్రంలో గ్రామానికి చెందిన జినుకుంట్ల వెంకన్న కు మంజూరు అయినా రూ 60వేల రూపాయల సిఎంఆర్‌ఎఫ్ చెక్ ను అయన అందజేశారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన తరువాత ప్రతీ ఒక్కరికి మేలు జరిగే కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ముక్యంగా రైతు రుణమాఫీ చేసి దేశంలో అన్ని రాష్ట్రలకు ఆదర్శనంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కుంచం సతీష్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొండా శ్రీనివాస్ రెడ్డి డెలిగేట్ సభ్యులు ముంగి శివ మారయ్య లక్ష్మా రెడ్డి పగిల శివ మెరుగు మధు వెంకటయ్య శ్రీనివాస్ నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహా నిధి చెక్కులు అందజేత

నవతెలంగాణ - చండూరు

మునుగోడు శాసన సభ్యులు కోమటి రెడ్డి రాజా గోపాల్ రెడ్డి సహకారంతో మున్సిపాలిటీలోని లబ్ధిదారులకు మంజూరైన రూ.1,58,500 ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను లను మున్సిపల్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అనంత చంద్ర శేఖర్ గౌడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్, కోడి గిరిబాబు , కోడి శ్రీనివాసులు,నల్లగంటి మల్లేశం,భూతరాజు వేణు,భీనపల్లి శేఖర్,పన్నాల లింగయ్య, సొప్పరి వెంకన్న సంకోజు బ్రహ్మం ,గుండూరి జనార్ధన్,పాలకూరి కిరణ్, ఇరిగి వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలలో హెల్త్ క్యాప్‌లు నిర్వహించాలి

నవతెలంగాణ-మోత్కూర్

రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో, సీజన్ వ్యాదులు ప్రబలే ప్రమాదం ఉందని, వైద్యసిబ్బందిని, మందులను ప్రజలకు అందుబాటులో ఉంచి, సీజన్ వ్యాధుల నివారణకు గ్రామాల్లో, హెల్త్ క్యాంప్‌లు నిర్వహించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం మోత్కూర్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.ఇప్పటికే గ్రామాలలో, విషజ్వరాలతో, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, డెంగ్యూ, చికెన్‌గున్యా, మలేరియా, లాంటి సీజన్ వ్యాధులతో, పేద, మధ్యతరగతి ప్రజలు, ప్రైవేటు వైద్యం పొందలేక, ప్రభుత్వ ఆసుపత్రులలో, వైద్యం అందక, ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు గ్రామాలలో పారిశుధ్యాన్ని పర్యవేక్షంచటంతో పాటు, నీటి ట్యాంకులను శుభ్రం చేయటం, దోమల నివారణకు చర్యలు చేపట్టాలని కోరారు.

సీఎం పవన్ కళ్యాణ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ -అడవిదేవులపల్లి

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ ఆవరణం లో సోమవారం ఉమ్మడి నల్గొండ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ కోట్రా గోవర్ధన్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. స్వచ్ఛందంగా రక్తదాన శిబిరంలో 20 మంది జనసైనికులు పాల్గొని రక్తదానం చేశారు.ఈ సందర్భంగా కేకు కటింగ్ చేసి పవన్ కళ్యాణ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం పులిహోర పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ కే జానీ పాషా, కనకయ్య, భార్గవ్,అనిల్,లింగేష్ యాదవ్ ఎస్.కె మాసూద్ పాషా,ఇండ్ల నాగి,కే మహేష్,కే జాన్,వలి రాజు,పరమేష్,పాశం చందరావు,బి సేవ్యమనీ,శ్రీనివాస్,భిక్ష తదితరులు పాల్గొన్నారు.

పెద్దవూర ప్రభుత్వాస్పత్రిలో ప్రమాద ఘంటికలు

- వర్షంలో కురుస్తున్న గదులు
- నత్తనడకన ఆసుపత్రి నిర్మాణ పనులు
- కూలెందుకు సిద్ధంగా ఉన్న వైద్యశాల
- వర్షం వస్తే గోడలకు విద్యుత్ షాక్
- భయంతో వణుకుతున్న సిబ్బంది, రోగులు

నవతెలంగాణ-పెద్దవూర

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి పైకి రంగులతో కనబడుతున్నా లోపల మాత్రం కూలిపోయి, ఇనుప ఊచలు తేలి పైన పటారంలోన లోటారం అన్న చందంగా ఉంది. ఈ ఆసుపత్రి దుస్థితి.1994 లో అప్పటి వ్యవసాయ శాఖమంత్రి కుందూరు జానారెడ్డి ప్రారంభోత్సవం చేశారు. ఇప్పటికి 30 ఏళ్ళు గత10 ఏళ్ల కింద చిన్న మరమ్మత్తులు చేపట్టారు.ఆ తరువాత 4 ఏండ్ల కింద మరమత్తులకు 3లక్షలుకేటాయించారు. ఆసుపత్రుల్లో చేసే పనిఎక్కువ ఉన్నందున టెండర్లు రాక పనులు ఆగిపోయాయి.



అప్పటినుంచి ఇప్పటివరకు ఎలాంటి మరమ్మతులు చేపట్టలేదు. దాంతో పరిస్థితి మరింత స్లాబు పెచ్చులు ఊడి పడుతుండడంతో గదులలోకి వెళ్లాలంటేనే వైద్యులు, సిబ్బంది జంకుతున్నారు. వర్షం



వస్తే ఆసుపత్రి గోడలకు షాక్ వస్తుంది. దీంతో సిబ్బంది భయం, భయంగా డ్యూటీ చేయాల్సిన పరిస్థితి. గురువారం రాత్రి నుంచి కురుస్తున్న వర్షాలుకు గదులు, వరండలో నీళ్లతో నిండిపోయింది.

పెచ్చులూడుతున్న స్లాబు..

యుడిసి వుండే మొత్తం 8 గదులు,ఒక వరండా ఉన్నాయి. ఇందులో యుడిసి పూర్తిగా కూలిపోయింది. లాబ్, వ్యాక్సినేషన్ గదులు 80 శాతం శిథిలవస్తకు,వరండా వర్షానికి నీళ్లే ,వర్షపు నీళ్లు కరెంటు మీటరు లోనుంచి కారి గోడలకు విద్యుత్ వస్తుంది.ప్రభుత్వ ఆస్పత్రి భవనం స్లాబులు అనేక చోట్ల పెచ్చులూడి రాడ్లు బయటపడి ప్రమాదఘంటికలు మొగుతున్నాయి.శిథిలావస్థకు చేరి ఏళ్ళుగడుస్తున్నాపట్టించుకోకపోవడంతో సిబ్బంది ప్రాణ భయంతో వణికి పోతున్నారు.

భయపడుతున్న రోగులు

మరమ్మతులు చేపట్టకపోవడం గోడలకు కరెంట్ షాక్ వస్తుండడం, పెచ్చులు ఊడి పడిపోతుండడంతో రోగులు భయాందోళనకు గురవుతున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనం ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితి నెలకొంది మండలంలో 46 గ్రామాల ప్రజలకు అందుబాటులో ఉన్న ఈ ఆస్పత్రి స్థితి గతులకు భయపడి ఇక్కడ చికిత్స పొందేందుకు ప్రజలు జంకుతున్నారు. దీంతో రోగుల సంఖ్య తగ్గుముఖం పట్టింది. అంతేగాక కనీసం అక్కడకి వచ్చిన రోగులు టాబ్లెట్ వేసు కుందామన్న చుక్క నీళ్లు దొరకని స్థితి. సిబ్బంది ఎవరి బాటిళ్లలో వారే నీళ్లు తెచ్చుకుంటారు. స్టాఫ్ నర్సు ల పరిస్థితి మరీ ఘోరం బాటిళ్లలో నీళ్లు అయిపోయినప్పుడల్లా బయటికి వెళ్లాల్సివచ్చేది ఆసమయంలో రోగులు టాబ్లెట్ల కు వస్తే లేరని వెళుతున్నారు. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి కొంత మెరిగయింది.పెద్దవూరలో హాస్పిటల్ శిదిలావస్తకు చేరడంతో మండలానికి 1.58 కోట్ల తో నూతన ఆసుపత్రి మంజూరైంది. రెండేళ్ల అవుతున్న నిర్మాణం పనులు నత్త నడకన నడుస్తున్నాయి.

నూతన ఆసుపత్రి పనులు జరుగుతున్నాయి.

వైద్యాధికారి నగేష్

నూతన ఆసుపత్రి పనులు జరుగుతున్నాయి.త్వరిత గతిన పూర్తిచేసి ఇక్కడినుంచి అందులోకి సిఫ్ట్ చేస్తేతప్ప మరో మార్గం లేదు. వర్షం వస్తే గోడలకు కరెంటు షాక్ వస్తుంది. అన్ని గదులు కురుస్తున్నాయి. ఈరోజు ఉదయం వర్షానికి వరండ పై కప్పు కూలింది. ఎప్పుడు ఎలాంటి ప్రమాదం జరుగుతుందో నని భయపడుతున్నాము. నూతన ఆసుపత్రి పనులు పూర్తి చేసి అందులోకి మార్చాలి.



ఆరుగురి ప్రాణాలు కాపాడిన పోలీసులు

- రెస్క్యూ ఆపరేషన్ చేసిన పోలీస్
- ఎస్పీ సన్ ప్రీత్‌సింగ్ పర్యవేక్షణలో రెస్క్యూ ఆపరేషన్

నవతెలంగాణ-కోదాడరూరల్

మండలపరిధిలోని నల్లబండగూడెం గ్రామ శివారులో పాలేరు బ్యాక్‌వాటర్‌లో చిక్కుకున్న ఆరుగురు కూలీలను పోలీసులు రెస్క్యూ ఆపరేషన్ చేసి ఆదివారం రాత్రి కాపాడారు.నల్లబండగుడెం గ్రామ శివారు పాలేరు బ్యాక్‌వాటర్‌లో చిక్కుకున్న గుడివాడకు చెంది 6 గురు కూలీలు ముగ్గురు ఆడవారు, ఒక చిన్నాపాప, ఇద్దరు మగవాళ్ళను పోలీసు, కోదాడ మత్స్యకార్మికుల సహాయంతో సురక్షితంగా రక్షించారు.కూలీలు పని చేస్తున్న కోళ్ల ఫామ్ షెడ్ లోకి పాలేరు బ్యాక్ వాటర్ రావడంతో ప్రమాదంలో చిక్కుకుని పోలీసు వారి సహాయంతో సురక్షితంగా బయటపడ్డారు. ప్రాణభయంతో వనికి ప్రాణాలతో బయటపడ్డ కూలీలు పోలీసు వారికి, గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు.వీరిని సురక్షితప్రాంతానికి తరలించారు.రెస్క్యూ ఆపరేషన్ లో అదనపు ఎస్పీ నాగేశ్వరరావు, డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి, కోదాడరూరల్ సీఐ రజితారెడ్డి, స్పెషల్ బ్రాంచిఇన్‌స్పెక్టర్ వీరరాఘవులు, ఎస్సై అనిల్, గ్రామస్తులు, కోదాడ మత్స్యకార్మిక సంఘం సభ్యులు వీరాస్వామి, గురుస్వామి, వేలాద్రి పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్సీ న్యాయవాదులపై వివక్షకు వ్యతిరేకంగా నల్ల బ్యాడ్జీలతో నిరసన

నవతెలంగాణ-దేవరకొండ



ఎస్సీ న్యాయవాదులపై వివక్షకు వ్యతిరేకంగా సోమవారం నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ దేవరకొండ కోర్టులో నూతనంగా సీనియర్ సివిల్ కోర్టు ప్రారంభోత్సవం సందర్భంగా బార్ ప్రెసిడెంట్, కార్యదర్శి ఎస్సీ న్యాయవాదులపై వివక్ష చూపిస్తూ కనీసం వారిని వేదిక పైకి పిలువ లేదన్నారు. ఇతర న్యాయవాదులలాగా అవకాశం కల్పించకపోవడం వివక్షత కాదా అని ప్రశ్నించారు. కనీసం న్యాయవాదులకే సమాచారం ఇవ్వకుండా, పైగా వారికీ ఏమి సంబంధం లేదని భావంతో ఉన్నారని తెలిపారు. దీనిపై త్వరలో సంబంధిత అధికారులను కలిసి విన్నవిస్తామన్నారు. నిరసన వ్యక్తం చేసిన న్యాయవాదులు వస్కులా శ్రీనివాస్,మాతంగి సురేష్, కొమ్ము రాజశేఖర్, ఎర్ర కృష్ణ జాంభవ్, కోరే శ్రీనివాస్, మద్దిమడుగు రామస్వామి, నూనె సురేష్, జున్నిద్దయ్య తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

జీతాలు ఇప్పించాలని మెడికల్ కళాశాల సిబ్బంది ధర్నా



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

పెండింగ్‌లో ఉన్న వేతనాలు ఇప్పించాలని కోరుతూ నల్లగొండ మెడికల్ కళాశాల శానిటేషన్, సెక్యూరిటీ గార్డ్ సిబ్బంది సోమవారం మెడికల్ కళాశాల ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు సిబ్బంది మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా సాయి సెక్యూరిటీ సర్వీస్ ఏజెన్సీ ఆధ్వర్యంలో నల్గొండ మెడికల్ కళాశాలలో శానిటేషన్ సిబ్బంది, సెక్యూరిటీ గార్డులుగా పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు. గత 2019 నుండి ఎనాడు జీతాలు, పిఎఫ్‌లు సక్రమంగా చెల్లించలేదని ఆరోపించారు. కేవలం రూ.5000 జీతం చెల్లిస్తున్నారని తెలిపారు. 2024 మార్చి 20వ తేదీన ఎ1 ఏజెన్సీకి అప్పటి కలెక్టర్ హరిచందన తాత్కాలికంగా అలట్ చేయడంతో మార్చి నెల జీతం రూ.11500 వేశారని తెలిపారు. ఆ తర్వాత ఏప్రిల్ నుండి నేటి వరకు ఏజెన్సీ వారు జీతాలు చెల్లించకుండా వేధింపులకు గురి చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఇప్పటికే జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి దృష్టికి విషయాన్ని తీసుకువెళ్లిన ఏజెన్సీ నిర్వాహకులు మంత్రి, కలెక్టర్ ఆదేశాలను పట్టించుకోకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన చెందతున్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో రాజు, అండాలు, మంగమ్మ విజయ, లక్ష్మి, చంద్రమ్మ, కరుణ, స్వర్ణ, రజిత, శిల్ప తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర సరిహద్దుల్లో పరిస్థితి దారుణం



- రహదారి వెంబడి నిలిచిన వాహనాలు
- వద్దన్నా దాటడానికి ప్రయత్నిస్తున్న ప్రయాణికులు

నవతెలంగాణ-కోదాడరూరల్

మండలపరిధిలోని నల్లబండ గూడెం రాష్ట్ర సరిహద్దు గరికపాడు వద్ద పాలేరు వాగుపై బిడ్జి కూలడంతో సోమవారం పరిస్థితి దారుణంగా తయారైంది. అధికారులు వాహనాలను అనుమతించకపోవడంతో ప్రధాన రహదారిపై అనేక వాహనాలు ఆగిపోయాయి.దీంతో పిల్లలు వృద్ధులు, మహిళలు అనేక ఇబ్బందులు పడ్డారు. దీంతో ఆ ప్రదేశంలో పోలీసులు పలు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. పాలేరు వాగు ఉధృతంగా ప్రవహించడంతో బిడ్జి పూర్తిగా ఎక్కడ పడుతుందోనని ప్రయాణికులను బిడ్జి మీదకు వెళ్లకుండా అధికారులు ఆపారు.అయినా ప్రయాణికులు మాట వినకుండా పోలీసు అధికారులతో వాదిస్తూ వెళుతూనే ఉన్నారు. ఏ క్షణాన ఏ ప్రమాదం చోటుచేసుకుంటుందోనని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

BEFORE THE HON'BLE TELANGANA STATE CONSUMER DISPUTES REDRESSAL COMMISSION-MAIN BENCH, AT: HYDERABAD
FA NO. 591 OF 2023
IN
C.C.NO.20 OF 2021
(DCDRC-NALGONDA)

Between:
Regional Manager National Insurance company Limited, Regional Office, Jubilee Buildings, I Floor, Nampally Station Road, Hyderabad-500001
...Appellant/Petitioner/2nd Opposite Party

And

Puttapaka @ Kasthala Nagamani W/o Late Vijays and Anr
Puttapaka @ Kasthala Nagamani W/o Late Vijay Aged: 35 Yrs, Occupation: House Wife, R/o:5-1-4 7/1, Pathachilukuru, Near Ramalayam Temple, Chilkuru Village & Mandal, Nalgonda Dist-508206
...Respondent/Complainant/Respondent

NOTICE TO RESPONDENT/COMPLAINANT/ RESPONDENT 1

In obedience to the directions of Hon'ble Telangana State consumer Disputes Redressal Commission in FA NO.591 OF 2023 IN CC 20 OF 2021 (DCDRC-NALGONDA) Dated 27/08/2024 the Appellant to get the notice published in the Local Addition of Nava Telangana Newspaper and accordingly the publication being made.

The matter now stands posted to 08/10/2024 for Respondent appearance either in person or through a counsel. If you fail to appear, The Hon'ble Commission may pass appropriate order/s by setting you as exparte.

(BY OF HON'BLE TELANGANA STATE COMMISSION)
(NATIONAL INSURANCE COMPANY LIMITED)
APPEALLENT
//BY ORDER OF THE COURT//
M/s G.Koteswara Rao.
ADVOCATE
L.B.Nagar, Hyderabad -500 068
Cell: 9959953244, 9398243203



ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన డాక్టర్ యశోద

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి

ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని జిల్లా ఇన్‌చార్జి డీఎంహెచ్ఓ యశోధ సోమవారం సందర్శించారు.రోగులకు అందుతున్న సేవలను పరిశీలించారు. ఎమర్జెన్సీ మందులను పరిశీలించారు.గూగుల్ మీట్ ద్వారా జిల్లాలోని అన్ని ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులతో జిల్లాలో ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై సమీక్ష చేశారు.విపరీతమైన వర్షాల వలన ప్రజలు అంటూ వ్యాధులు పడకుండా అంటూ వ్యాధులు వ్యాప్తి చెందకుండా జిల్లాలోని అందరు వైద్యాధికారులు ఆరోగ్యశాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండి ప్రజలకు సరైన వైద్య సేవలు అందించాలని సూచించారు రాపిడ్ రెస్పాన్స్ టీం ఏర్పాటు చేసి 24 గంటలు వారు వారి పరిధిలోని ఎలాంటి ఎమర్జెన్సీ అవసరం ఉన్న సేవలందించుటకు సిద్ధంగా ఉంచామని చెప్పారు ప్రజలు కూడా అవసరమైతేనే బయటకు రావాలని సూచించారు. డెంగ్యూ మలేరియా తదితర నిర్ధారణ పరీక్ష కిట్లను అన్ని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో,ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలలో అందుబాటులో ఉంచామన్నారు.ముఖ్యంగా ప్రజలందరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు తమ పరిసరాలను శుభ్రంగా సూచించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి

నవతెలంగాణ-చండూరు

కాంగ్రెస్ మున్సిపాలిటీ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్‌గౌడ్ అధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి వై ఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా ఇందిరాగాంధీ చౌరస్తాలో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ ఛైర్మన్ దోటిసుజాత వెంకటేష్‌యాదవ్, మాజీ సర్పంచులు కోడి గిరిబాబు, నల్లగంటి మల్లేష్, భూతరాజు వేణు, జనార్దన్, ముజ్జు, పన్నాల లింగయ్య, సంకోజు బ్రహ్మం, ఇరిగి వెంకటేశం కిరన్, సొప్పరి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

నార్కట్ పల్లి : మండల పరిధిలోని మాండ్ర గ్రామంలో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 14వ వర్ధంతిని సోమవారం గుండు. నర్సింహ అధ్వర్యంలో నిర్వహించారు. వైయస్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రంలో దొండ.రమేష్, మాట వెంకన్న దొండ రమేశ్ నల్ల చంద్రయ్య, గురిజ.రమేష్, పంగరాము లింగయ్య, బండ శ్రీకాంత్ రెడ్డి వనం . లక్ష్మమ్మ, శివ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల : డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా సోమవారం పట్టణ కేంద్రంతో పాటు మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు జడల చిన్న మల్లయ్య, కౌన్సిలర్లు బెల్లీ సత్తయ్య, కోనేటి కృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏళ్ల చంద్రశేఖర్, జంపాల వెంకన్న ,ఎస్కే ఇబ్రహీం, నీలకంఠం లింగస్వామి, అజిత్ రెడ్డి, పొట్లపల్లి రవి తదితరులు పాల్గొన్నారు.



నల్గొండ కలెక్టరేట్: నల్గొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో మాజీ సీఎం, దివంగత నేత వైయస్సార్ వర్ధంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో వైయస్సార్ చిత్రపటానికి కులమాలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో నల్లగొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, కౌన్సిలర్లు జూలకంటి శ్రీనివాస్, ప్రదీప్ నాయక్, గాలి నాగరాజు, మామిడి కార్తీక్, పాదం అనిల్, పోలే జయకుమార్ , తోలకోప్పుల గిరి, కిన్నెర అంజి తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయంలో: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి కార్యక్రమాన్ని నల్లగొండ మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి మున్సిపల్ కార్యాలయంలో ఉన్న వైయస్సార్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల కోసం వైయస్సార్ ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వారి అభివృద్ధి కోసం కృషి చేశారని కొనియాడారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నల్లగొండ పట్టణ అధ్యక్షులు గుమ్మల మోహన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



యానాల శాంతమ్మ చిత్రపటానికి నివాళులు

నకిరేకల్ : నకిరేకల్ పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు యానాల మోహన్ రెడ్డి సతీమణి యానాల శాంతమ్మ ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందారు. సోమవారం దశదినకర్మ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

ఉద్యోగ విరమణ సన్మాన సభ



నవతెలంగాణ-క్లాక్ టవర్

పట్టణంలోని బాలాజీ ఫంక్షన్ హాల్‌లో సోమవారం ఉపాధ్యయులు ఎజాజ్ ఖాతూన్ ఉద్యోగ విరమణ సమన్మాన సభ నిర్వహించారు. ఎజాజ్ ఖాతూన్ విజ్ఞానజ్యోతి ఎయిడెడ్ ప్రాథమిక పాఠశాలలో ఎస్జీటీగా పనిచేసి డిప్యూటేషన్ పై నల్లగొండ పట్టణంలోని ఎంకేవి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పద్మా నగర్ నందు పనిచేస్తూ ఉద్యోగ విరమణ పొందారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ అలుగు బెల్లి నర్సిరెడ్డి హాజరై మాట్లాడుతూ ఎజాజ్ ఖాతూన్ టీచర్ ఎంతో క్రమశిక్షణతో, పిల్లల పట్ల ప్రేమతో, అంకితభావంతో వృత్తిని నిబద్ధతతో పని చేశారు టీచర్‌గా మంచి పేరు తెచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ మండల విద్యాధికారి కత్తుల అరుంధతి, నవ్వదమనేశ్వరూ, టీఎస్-యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎడ్ల సైదులు, ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం, నర్రా శేఖర్ రెడ్డి, వెంకన్న, మురలయ్య, నరసింహ, లక్ష్మీనారాయణ , పాల్గొన్నారు.

రాష్ట్రంలో తక్షణమే కులగణన చేపట్టాలని ధర్నా

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



రాష్ట్రంలో తక్షణమే సమగ్ర కులగణన చేపట్టాలని, స్థానిక ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు చక్రహరి రామరాజు డిమాండ్ చేశారు. కులగనన చేపట్టాలని కోరుతూ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ప్రకారం కుల గణన చేపట్టాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోకి వచ్చిన ఆరు నెలలో బిసిల కులగణన చేపడతామని హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. కానీ ప్రభుత్వం ఏర్పడి నేటికీ ఎనిమిది నెలలు అవుతున్నప్పటికీ కుల గణన చేపట్టకపోవడం విచారకరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నేలపట్ల సత్యనారాయణ, కోశాధికారి నల్ల సోమమల్లన్న ముదిరాజ్, కార్యనిర్వహణ అధ్యక్షులు కాసోజు విశ్వనాథం, ఉపాధ్యక్షులు నకిరేకంటి కాశయ్య గౌడ్, సీనియర్ ఉపాధ్యక్షులు కేశ బోయిన శంకర్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

వర్ష బాధితుల సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్తాం



నవతెలంగాణ-హుజూర్‌నగర్

ఇటీవల కురిసిన భారీ వర్షానికి నష్టపోయిన దద్దనాల చెరువు శివాలయం వీధి ముత్యాలమ్మ గుడి అంబేద్కర్ కాలనీ లింగగిరి రోడ్ మరియు శ్రీనగర్ కాలనీ తదితర ప్రాంతాలలో బాధితుల యొక్క సమస్యలను భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని కాంగ్రెస్ మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.కె మన్సూర్ అలీ, ఎస్‌కె.సైదా, జక్కుల మల్లయ్య అన్నారు సోమవారం పట్టణంలో పోలో వార్డులలో పర్యటించి నష్టపోయిన వారి ని సమస్యను అడిగి తెలుసుకున్నారు.వర్షపు నీరు వచ్చి దెబ్బతిన్న ఇండ్లను, దుకాణాలను వారు ప్రత్యక్షంగా చూశారు.జరిగిన నష్టాన్ని అడిగి తెలుసుకున్నారు .అదేవిధంగా డ్రయినేజీలను కూడా పరిశీలించారు.కూలిపోయిన డ్రయినేజీలో మరమ్మతులు చేయించేవిధంగా అధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు.ఈ కార్యక్రమంలో గౌడ సొసైటీ సంఘం అధ్యక్షుడు వల్లభ దాస్ కృష్ణ ముషం సత్యనారాయణ ఉప్పల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

రైతు రుణమాఫీ కుటుంబ సర్వేను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్

నవతెలంగాణ-ఆలేరుటౌను

ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో సోమవారం రైతు రుణమాఫీ కుటుంబ సర్వే కార్యక్రమాన్ని జిల్లా వ్యవసాయ అధికారి బి.గోపాల్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు రుణమాఫీ 2024 లో భాగంగా కుటుంబ సభ్యుల నిర్ధారణ జరగకపోవడం వల్ల రుణమాఫీ జరగని రైతుల కుటుంబ సర్వేను, వ్యవసాయ శాఖ చేపట్టిందన్నారు.కుటుంబ సభ్యుల నిర్ధారణ జరగకపోవడం వలన రుణమాఫీ కానీ ప్రతి ఒక్క రైతు తమ యొక్క కుటుంబ సభ్యుల నిర్ధారణ వ్యవసాయ శాఖ అధికారుల వద్ద చేయించుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎస్.శ్రీనివాస్, ఏఈఓలు నాగార్జున, శాలిని, శివకుమార్, రైతులు మాధవరెడ్డి,రాములు మల్లయ్య, వెంకటేష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

ఒక చిత్రం లక్ష అక్షరాలకు ప్రతి బింబం



- ప్రజాస్వామ్యంలోని మూడు స్తంభాలకు దిశ నిర్దేశం చేసేదే నాలుగవ స్తంభం
- జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతా
- ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

నవతెలంగాణ నల్గొండ కలెక్టరేట్

ఒక చిత్రం లక్ష అక్షరాలకు ప్రతిబింబమని, ప్రజాస్వామ్యంలోని మూడు స్తంభాలకు దిశ నిర్దేశం చేసేది నాలుగవ స్తంభం (జర్నలిజం) అని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి పేర్కొన్నారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా నల్లగొండ జిల్లా నుండి ఉత్తమ ఫోటోగ్రాఫర్లుగా రాష్ట్రస్థాయిలో అవార్డులు పొందిన 5 గురు ఫోటోగ్రాఫర్లకు సోమవారం యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రజాస్వామ్యంలోని మూడు స్తంభాలకు దండిగా వనరులు ఉంటాయని, నాలుగవ స్తంభం అయిన జర్నలిస్టులు వాళ్ల కళ్ళపై వాళ్లే నిలబడి సమాజాన్ని, దేశాన్ని, రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్తున్నారని అన్నారు. సమాజంలోని విషయాలను చిత్రంగా మలిచి సమాజంలో జరుగుతున్న విషయాలను ప్రజలకు అందించడం గొప్ప విషయమని కొనియాడారు. అందరి సమిష్టి కృషితోనే వార్తకు సమగ్రత వస్తుందని, అప్పుడే దానిని ప్రజలకు సమగ్రంగా అందించబడుతుందని అన్నారు. పలువురు జర్నలిస్టులు సమస్యలను ఎమ్మెల్సీ దృష్టికి తీసుకు వెళ్ళగా ఆ విషయం పై మాట్లాడుతూ జర్నలిస్టులు కోరుతున్న కోరికలు గొంతెమ్మ కోరికలు కావని, వారికి ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డ వచ్చే విధంగా తన వంతు కృషి చేస్తానని, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. నవతెలంగాణ మేనేజర్ పుప్పాల మట్టయ్య మాట్లాడుతూ ఫోటో జర్నలిస్టులు ఫోటో కోసం పడే ఆరాటం చాలా గొప్పదని కొనియాడారు.వార్తను చూసినప్పుడు కలిగే అనుభూతి కంటే దృశ్యం చూసినప్పుడు కలిగే అనుభూతి చాలా గొప్పగా ఉంటుందని అన్నారు. వార్తల కంటే కూడా దృశ్యాలు ఎప్పుడు కూడా కలకాలం గుర్తుండిపోతాయని పేర్కొన్నారు. జిల్లా నుండి ఐదుగురు ఫోటోగ్రాఫర్లు రాష్ట్రస్థాయిలో ఎంపికై అవార్డులు పొందడం అభినందనీయం అన్నారు. జిల్లాలోని ఇతర ఫోటోగ్రాఫర్లు కూడా మంచి చిత్రాలను తీసి అవార్డులను పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో సన్మాన గ్రహీతలు ముచ్చర్ల విజయ్, ముచ్చర్ల శీను, ఆకాష్, కంది బజరంగ్ ప్రసాద్, నరేందర్, టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం. రాజశేఖర్ రెడ్డి జిల్లా అధ్యక్షులు ఎడ్ల సైదులు, జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం, వివిధ పత్రికల ప్రతినిధులు పాల్గొన్నారు.

చందంపల్లిలో రుణమాఫీ కుటుంబ సభ్యుల నిర్ధారణ

నవతెలంగాణ-నకిరేకల్



మండలంలోని చందంపల్లి గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రుణమాఫీ కానీ రైతుల కుటుంబ సభ్యుల నిర్ధారణ కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ జానిమియా, ఏఈఓ ఇదయతుల, రైతులు ఉన్నారు.

బోనాల ఉత్సవాలు

నవతెలంగాణ-మునుగోడు



మండలంలోని పలివెల గ్రామంలో కురుమల ఆరాధ్య దైవం, శ్రీబీరప్ప, కామరాతి బోనాల ఉత్సవాలు సోమవారం. ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి ధూప దీప నైవేద్యాలతో బోనాల సమర్పించారుఈ కార్యక్రమంలో పెద్ద కుర్మ మల్లేష్, శెలోజి గుత్తి గాలయ్య, చెరుకుపల్లి వెంకన్న, లింగస్వామి గుత్తి శేఖర్, గుజ్జ నరసింహ, గుత్తి శంకర్,తదితరులు పాల్గొన్నారు.

ఏ ఆసరా లేని నిరుపేదలను ఆదుకోవడమే గాంధీజీ ఫౌండేషన్ ఆశయం

- డాక్టర్ కోడి శ్రీనివాసులు దంపతులు

నవతెలంగాణ-చండూరు



ఏ ఆసరా లేని నిరుపేదలను ఆదుకోవడమే గాంధీజీ ఫౌండేషన్ ఆశయమని ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మెన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు,ప్రధాన కార్యదర్శి కోడి అరుణ అన్నారు. 20 మంది నిరుపేదలకు నిత్యావసర సరుకుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ మా జీవితం ఉన్నంతవరకు గాంధీజీ ఫౌండేషన్ ద్వారా నిరుపేదలకు ఉచిత నిత్యావసర సరుకుల పంపిణీ తో పాటు మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్ సత్యనారాయణమూర్తి, బోడ యాదయ్య, బుషిపాక యాదగిరి, గణేష్, బోడ విజయ్,గోపి తదితరులు పాల్గొన్నారు.

వరద నీటి నుండి మట్టపల్లి ఆలయం రక్షణ

నవతెలంగాణ-మఠంపల్లి

మట్టపల్లి ఆలయాన్ని పులిచింతల బ్యాక్ వాటర్ నుండి కాపాడేందుకు ఆలయం వారు అవిశ్రాంతంగా శ్రమిస్తున్నారు.భారీ వర్షాలతో సాగర్ గేట్లు ఎత్తడంతో పులిచింతలకు లక్షల క్యూసెక్కుల నీళ్లు ప్రవహిస్తున్నాయి.మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహ ఆలయం పులిచింతలముంపు నుండి కాపాడేందుకు కరకట్ట నిర్మించారు.నీళ్లు స్టాక్ ఉండడంతో కరకట్ట లీకై వరదలు వచ్చిన ప్రతిసారి ఆలయంలోకి నీరు చేరడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఆలయంలో నీటిని బయటకు పంపించేందుకు నాలుగు మోటార్లతో నిత్యం శ్రమిస్తున్నారు.రాబోయే కాలంలో ఎప్పటికైనా ఈకరకట్టతో ప్రమాదం పొంచి ఉంది.కరకట్టకు సపోర్టుగా మరొకరకట్ట నిర్మించాల్సి ఉంది.





చౌటుప్పల్‌లో..

ఘనంగా పవర్‌స్టార్ పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలో మెగా ఫ్యాన్స్ జనసేన కార్యకర్తల ఆధ్వర్యంలో పవర్‌స్టార్ ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా సోమవారం నిర్వహి ంచారు.ఈ సందర్భంగా మెగా ఫ్యాన్స్ రాష్ట్ర నాయకులు ఏఎస్ఆర్ వృక్షం చైర్మెన్ ఆవుల సైదేశ్వరరావు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ సినీరంగంలో రాజకీయరంగంలో చరిత్ర సృష్టించిన అభిమన్యుడని కొనియాడారు. పట్టణంలో రక్తదానం,మొక్కలు నాటడం అన్నదాన కార్యక్రమాలు ఆంజనేయ స్వామి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహి ంచారు.ఈ కార్యక్రమంలో శీలంనాగరాజు, జెఆర్ కె నాయుడు, ధగడ్, గోపి,కస్తూరి సురేష్, కొల్లునవీన్, హసనమియా, సైదులుయాదవ్, రాజు, వెంకన్న,అవతార్ మధు పాల్గొన్నారు.

చౌటుప్పల్: చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో చౌటుప్పల్ జనసేన పార్టీ ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ 53వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు పర్నె శివారెడ్డి, తొర్పునూరి లింగస్వామిగౌడ్, మండల నాయకులు పెద్దగోని లింగస్వామి గౌడ్, ప్రశాంత్, శ్రీకాంత్, మధు, మహేశ్, నరేశ్, రాజు, శ్రీశైలం, శివ, రేహాన్, అంజి, బాలరాజు, నర్సింహా పాల్గొన్నారు.

గణేష్ మండపాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

గ్రామాలలో ఈనెల 7వ తేదీ నుండి నిర్వహించే వినాయక చవితి సందర్భంగా గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గణేష్ మంటపాల నిర్వహణ కమిటీదారులు మంటపాల, విగ్రహాల ఏర్పాటుకు పోలీసుల అనుమతి తప్పక తీసుకోవాలని ఎస్ఐ పెరిక రవీందర్ అన్నారు.ఆయన సోమవారం స్థానిక విలేఖర్లతో మాట్లాడుతూ పోలీసు డిపార్ట్మెంట్ వారి అనుమతి పొందడానికి ఆన్లైన్‌లో ఈ క్రింది లింక్ ద్వారా అప్లై చేసుకోవాలని http://policeportal.tspolice.gov.in/index.htm తెలిపారు.ఆన్లైన్ దరఖాస్తు ఫారంతో పాటు విద్యుత్ శాఖ అనుమతి, హౌస్ ఓనర్ పర్మిషన్, స్పీకర్స్ కోసం అనుమతి అప్లికేషన్, పోలీసుస్టేషన్ నందు సమర్పించాలని, డీజేలకు అనుమతి లేదని తెలిపారు.

మరపురాని మహానేత వైఎస్.రాజశేఖర్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

మరపురాని మహానేత దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి అని మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్,పట్టణ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చెంచల శ్రీనివాస్‌లు అన్నారు. సోమవారం స్థానిక రెడ్ హౌస్ లో జరిగిన రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి కార్యక్రమంలో వారు చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పేద ప్రజలకు ఎన్నో పథకాలు అమలు చేసి వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన గొప్ప వ్యక్తి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని కొనియాడారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతీ ఒక్కరు పనిచేయాలన్నారు. ప్రజలకు చేరువయ్యే పలు సంక్షేమ పథకాలు ప్రారంభించి చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. ఇప్పుడున్న ప్రతి నాయకుడు ఆయన అడుగుజాడల్లో నడవాలని, అలాంటి పరిపాలన అందించిన ఆయన మన మధ్య లేకపోవడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమములో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కోదాడటౌన్ : మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి ఆశయాలు సాధించాలని మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నబాబు అన్నారు. సోమవారం పట్టణంలోని వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ ఎండి ఫాతిమా, ఖాజామోయినుద్దీన్, నెమ్మాది దేవమణి, రావెళ్లకృష్ణారావు, వేమూరివిద్యాసాగర్, మేకపోతులసత్యనారాయణ, చందుసత్యనారాయణ, చింతపండు నరసింహారావు, పసుపులేటి నర్సింహామూర్తి, పోతురాజు శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

కాల్వ కట్టకు మరమ్మతులు చేయాలి

నవతెలంగాణ-మునగాల



కోత గురవుతున్న ఎడమ కాలువకు కట్టకు తక్షణమే మరమ్మతులు చేయాలని సామాజిక కార్యకర్త గంధం సైదులు కోరారు.విషయాన్ని సోమవారం నాగార్జున సాగర్ ప్రాజెక్టు చీఫ్ ఇంజనీర్ రమేశ్ దృష్టికి తీసుకెళ్లారు.సాగర్ ప్రధాన ఎడమకాలవకు నడిగూడెం మండలం రామాపురం, కృష్ణానగర్ సమీపంలోని 117 కిలోమీటర్ల వద్ద బుంగపడి కోతకు గురవుతున్నట్టు తెలిపారు.ఇటీవల ఆ ప్రదేశంలో బుంగపడి రాకపోకలు ఇబ్బంది జరిగిన విషయాన్ని గుర్తుచేశారు.తక్షణమే ఆ ప్రదేశాన్ని పరిశీలించి మరమ్మతులు చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని హుజూర్‌నగర్ సీఐని ఆదేశించారు.

తొగర్రాయిలో మౌలిక సదుపాయాలు కల్పించాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

మండలపరిధిలోని తొగర్రాయి గ్రామంలో యుద్ధ ప్రాతిపదికన మౌలిక సదుపాయాలు కల్పించాలని బీఆర్ఎస్ గ్రామ శాఖఅధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, తాజా మాజీ సర్పంచ్ దొంగల లక్ష్మీనారాయణ, గ్రామస్తులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా గ్రామంలో ముంపు ప్రదేశాలను గ్రామస్తులతో కలిసి పరిశీలించి మాట్లాడారు.చిలుకూరు మండలం నారాయణపురం చెరువుకట్ట తెగడం, భారీ వర్షం రావడంతో వరద తొగర్రాయి గ్రామాన్ని అతలాకుతలం చేసిందన్నారు. గ్రామంలో పాతఊరు, కొత్త ఊరులను కలిపే బ్రిడ్జి కొట్టుకుపోయిందన్నారు.దీంతో పాత ఊరుకు రాకపోకలు లేక గ్రామస్తులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు.వరదలు రావడంతో నీరు మొత్తం కలుషితమైనది దీంతో తాగడానికి నీరు కూడా లేదన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

వృద్ధులకు ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని, కమ్యూనిటీ డవలప్మెంట్ సెంటర్ ఆధ్వర్యంలో నిరుపేదలకు, వృద్ధులకు, వితంతు' మహిళలకు, ఆర్థికంగా చేయూతను అందించడం జరుగుతుందని సీడబ్ల్యూసీ అధ్యక్షులు వంగాల రత్నప్రసాద్ అన్నారు. పిడబ్ల్యుసి ఆవిర్భవించి ఏడేళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం సీడబ్ల్యూసీ సెంటర్లో వేడుకలను ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి వృద్ధులకు ఆర్థిక చేయూతను అందించి మాట్లాడారు. ఏడేళ్ళ క్రితం ఏర్పాటు చేసిన కమ్యూనిటీ డవలప్మెంట్ సెంటర్ ఆధ్వర్యంలో యువతకు స్వయం ఉపాధి కల్పించడంతో పాటు ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు.ఏడేళ్ళ కాలంలో తమ సంస్థకు అన్ని విధాల సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీడబ్ల్యూసీ ఉపాధ్యక్షులు చింతకింది అనిల్కుమార్, జనరల్ సెక్రటరీ రాఘవేందర్, సూర్యాపేట డివిజన్ ప్రతినిధులు బొజ్జ ప్రశాంత్, మంద బెంజ్మెన్, వంగాల లాజర్, సంద్రపాటి లక్ష్మణ్, ఎం.జయరాజ్, బి.జయరాజ్, శేకర్ బాబు, క్రీస్తు సంఘం సభ్యులు పాల్గొన్నారు.